PRABHATA SURYA

ప్రభాత సూర్య

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

వేల రూ.5/ - పేజీలు : 8 ఆదివారం 26 అక్టోబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

96667 32777

ప్రభాత సూర్య

www.suryaa.news


### మళ్లీ పెరిగిన బంగారం ధరలు.. తులం ఎంతంటే..?

దీపావళి తర్వాత క్రమంగా తగ్గుతూ వస్తున్న బంగారం ధరలు ఇవాళ స్వల్పంగా పెరిగాయి. శనివారం ట్రేడింగ్‌లో తులంపై రూ.1,250 పెరిగింది. దీంతో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల బంగారం ధర రూ.1,25,620కి చేరింది. అటు 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,150 పెరిగి రూ.1,15,150గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 25, 770కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 15, 300కి చేరుకుంది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1.70 లక్షల వద్ద కొనసాగుతోంది.

# ఎవరూ రచ్చకెక్కొద్దు!

- మంత్రులు, నేతల విభేదాలను అంతర్గతంగా పరిష్కరించుకోండి
- సీఎం, డిప్యూటీ సీఎం, పీసీసీలకు సూచించిన కాంగ్రెస్ అధిష్టానం
- స్థానిక సంస్థల ఎన్నికలు, రిజర్వేషన్ల అమలుపై చర్చలు
- 15 రోజుల్లోగా డీసీసీ అధ్యక్షుల నియామకం పూర్తికి నిర్ణయం
- ప్రతి ఉమ్మడి జిల్లాలో కచ్చితంగా ఒక ఓసీ, ఒక బీసీ డీసీసీ అధ్యక్షుడు!
- విధాన నిర్ణయాల్లో డీసీసీలకు మరింత స్వేచ్ఛ ఇవ్వాలని చర్చ



న్యూఢిల్లీ

గత కొన్ని రోజులుగా తెలంగాణ కాంగ్రెస్‌లో, ప్రభుత్వంలో జరుగుతున్న పరిణామాలపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అసంతృప్తి వ్యక్తం చేసినట్లు ఏఐసీసీ వర్గాల ద్వారా తెలిసింది. ముఖ్యంగా మంత్రుల స్థాయిలోనే విభేదాలు రచ్చ కెక్కడంపై పార్టీ సంస్థాగత వ్యవహారాల ఇన్‌చార్జి కేసీ వేణు గోపాల్ రాష్ట్ర నేతలకు క్లాస్ తీసుకున్నట్లు సమాచారం. పార్టీలో అంతర్గతంగా చర్చించాల్సిన అంశాలను బహిరంగ వేదికలు, మీడియా ముందు మాట్లాడటాన్ని కేసీ తప్పుపట్టినట్లు తెలిసింది. డీసీసీ అధ్యక్ష నియా మకాల అంశంపై చర్చించేందుకు శనివారం ఢిల్లీకి వచ్చిన తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌లు రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై కేసీ వేణుగోపాల్‌తో చర్చించారు. ఈ సందర్భంగా ఇటీవల పలువురు రాష్ట్ర మంత్రులు, నేతల మధ్య పొడచూపిన విభేదాలపై ఆయన ప్రశ్నించినట్లు తెలిసింది. అయితే, వివాదాలను పరిష్కరించే దిశగా తీసుకున్న చర్యలను ఆయనకు రాష్ట్ర నేతలు వివరించారు. సమస్యలపై అంతర్గతంగా చర్చించుకోవా లని, రచ్చకెక్కవద్దని నేతలకు కేసీ ఈ సందర్భంగా సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీలకు 42% రిజర్వేషన్లపైనా చర్చ జరిగినట్లు


- మిగతా2లో



## జీవితబీమా.. అదానీకి ధీమా!

- ఎల్‌ఐసీ నిధుల మళ్లింపునకు రంగంలోకి ఆర్థిక శాఖ
- 34,251 కోట్ల నిధుల కోసం ప్రతిపాదనలు
- అదానీ గ్రూప్‌లో ఎల్‌ఐసీ పెట్టుబడులకు కేంద్రం ఒత్తిళ్లు
- ముప్పుందని తెలిసినప్పటికీ పెట్టుబడులకు ఆమోదం
- విదేశీ బ్యాంకులు అదానీకి రుణాలు ఇవ్వకపోవడంతోనే
- అమెరికన్ పత్రిక 'ది వాషింగ్టన్ పోస్ట్'లో సంచలన కథనం
- ప్రజల డబ్బుతో మోదీ సర్కారు జూదమేంటి?: నిపుణులు

5



## భూగర్భంలో రయ్ రయ్

- దుబాయ్‌లో అండర్‌గ్రౌండ్ లూప్
- విద్యుత్తు వాహనాలతో హైస్పీడ్ జర్నీ
- ట్రాఫిక్ సమస్యల కట్టడే లక్ష్యం

## అభివృద్ధి కావాలా? ఆటవిక పాలనా?



- ప్రతి ఒక్క చొరబాటుదారుడిని గుర్తిస్తాం
- ఓటరు జాబితా నుంచి పేరును తొలగిస్తాం
- వారి స్వదేశానికి పంపిస్తాం"
- ఆర్జేడీ పాలనలో హత్యలు, దోపిడీలు తదితర అనేక నేరాలు యథేచ్ఛగా జరిగాయి

5

## 12,000 ప్రత్యేక రైళ్లు ఎక్కడ

- కిక్కిరిసిపోతున్న బిహార్ రైళ్లపై కేంద్రాన్ని నిలదీసిన రాహుల్
- కొన్ని రైళ్లు సామార్థ్యానికి మించి 200 శాతం కెపాసిటీతో నడుస్తున్నాయి
- కేంద్రంలోనూ, బిహార్‌లోనూ అధికారంలో ఉన్న 'డబుల్ ఇంజన్' ప్రభుత్వం పనితీరు ఇదేనా
- ప్రయాణం అత్యంత అమానవీయంగా మారింది.



# మీరు మారరా

- శాఖల మధ్య సమన్వయమే ఉండదా?.. మీరెలా పని చేస్తున్నారో అర్థమవుతోందా?
- హైదరాబాద్‌లో ఏ రోడ్డుపై చూసినా చెత్తే.. ఆ పరిస్థితి ఎందుకొచ్చింది?.. ఇదీ నేనే చెప్పాలా?
- శాఖాధిపతులే అలసత్వంగా వ్యవహరిస్తే ఎలా?.. మెరుగైన వ్యవస్థను తీసుకురావాలి
- టిమ్స్ పనులపై గతంలో చెప్పిన వివరాలే మళ్లీ చెప్తారా?.. క్షేత్రస్థాయిలో ఒక్కసారైనా తిరిగారా?
- పలు శాఖలపై సమీక్షల్లో అధికారుల మీద ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం



హైదరాబాద్

"హైదరాబాద్‌లో చెత్త సేకరణ, శుభ్రత విషయం కూడా నేనే చెప్పాలా. ఎటు చూసినా రోడ్లపై చెత్త కనబడుతోంది. మీకు కనబడడం లేదా.. అసలు తనిఖీలకు వెళ్తున్నారా.. క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేస్తున్నారా. మీ తీరు ఇకనైనా మార్చుకోండి.. చెత్త నిర్వహణపై తక్షణమే చర్యలు చేపట్టండి. మెరుగైన వ్యవస్థను రూపొందించండి. రోడ్లపై చెత్త కనబడితే చర్యలు తప్పవు" "రెండు శాఖల మధ్య సమన్వయం చేసుకోవాలని, కలిసి పనిచేయాలని కూడా నేను చెప్పాలా. అది మీకు తెలియదా. సమీక్షకు వచ్చేటప్పుడు గతంలో ఇచ్చిన నివేదికలనే మళ్లీ తీసుకొస్తారా. ఇదా మీ పనితనం. కీలక అధికారులు వ్యవహరించేది ఇలాగేనా. ఇకనైనా సమన్వయంతో వ్యవహరించి.. పనులు త్వరితగతిన పూర్తి చేయండి" ఇటీవల పలు శాఖలపై సమీక్షల సందర్భంగా పలువురు ఐఏఎస్ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలివి. మునిసిపల్, వైద్య-ఆరోగ్య, ఆర్ అండ్ బీతోపాటు మరో రెండు, మూడు శాఖలపై ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి వరుస సమీక్షలు నిర్వహించారు. ఆ సమయంలోనే అధికారులు వ్యవహరిస్తున్న తీరు, ఆయాశాఖల్లో అవలంబిస్తున్న విధానాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసినట్లు

- మిగతా2లో

## ఉద్యమకారులకు అన్యాయం

- వారికి ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వలేకపోయాం
- అమరుల ఆశయాలకు కొట్లాడలేకపోయా
- అమరులు, ఉద్యమకారులకు ఇప్పుడు క్షమాపణలు చెబుతున్నా
- 20 ఏళ్లు కేసీఆర్, బీఆర్ఎస్ కోసం పనిచేశా
- కుట్ర చేసి బయటకు పంపారు
- నా దారి నేను వెతుక్కుంటున్నా: కవిత
- నిజామాబాద్‌లో జాగృతి-జనం బాట షురూ

నిజామాబాద్/నవీపేట/గన్‌పార్క్

"అమరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ వచ్చింది. కానీ.. వారికి ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వలేకపోయాం. ఉద్యమకారుల్లో కొంతమందికి మాత్రమే ఎమ్మెల్యే, ఎంపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్‌లు వంటి అవకాశాలు వచ్చాయి. ఇంకా వేలాది మందికి న్యాయం జరగలేదు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో అమరుల ఆశయసాధన కోసం నేను గట్టిగా కొట్లాడలేకపోయి నందుకు అమరులు,

- మిగతా2లో



## మేం కోవర్టులం కాదు

- మాలో విప్లవతత్వం చచ్చిపోలేదు
- ప్రజాపోరాటాలకు ఇప్పటికీ సిద్ధమే
- నంబాల నిర్ణయం మేరకే విరమణ
- అవగాహన లేని వ్యాఖ్యలు వద్దు
- మాజీ మావోయిస్టు ఆశన్న ప్రకటన



భద్రాద్రి కొత్తగూడెం

కోవర్టులుగా తమను చిత్రీకరిస్తున్న వారు, ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని మాజీ మావోయిస్టు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న విజ్ఞప్తి చేశారు. తమలో విప్లవ తత్వం ఇంకా చనిపోలేదని, ప్రజాపోరాటాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ఈమేరకు తనతో పాటు లొంగిపోయిన 210 మంది మావోయిస్టులతో కలిసి ఛత్తీస్‌గఢ్ నుంచి మాట్లాడిన వీడియోను ఆయన శనివారం విడుదల చేశారు. అందులో ఆశన్న పేర్కొన్న ముఖ్యమైన అంశాలు ఆయన మాటల్లోనే.. కేంద్ర కమిటీ స్థాయి నాయకులు

- మిగతా2లో

## బీఎంసీ ఎన్నికలపై బీజేపీ కసరత్తు

- 150 సీట్లలో పోటీ యోచన
- బీఎంసీ ఎన్నికల్లో ఠాక్రే సోదరులు ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రే పొత్తు పెట్టుకుంటారనే బలమైన అంచనాలు
- మహాయుతి కూటమిలో భాగంగా 140 నుంచి 150 సీట్లలో పోటీ చేయాలని కమలనాథుల ఆలోచన
- బీజేపీ భాగస్వామ్య పార్టీ అయిన ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేన 70 నుంచి 80 సీట్లలో పోటీ చేసే అవకాశాలు

5



# ఎవరూ రచ్చకెక్కొద్దు!

-మొదటిపేజీ తరువాయి

తెలిసింది. బీసీ రిజర్వేషన్లపై నవంబర్ 3న హైకోర్టులో విచారణ ఉన్నందున ఆ తర్వాత మరోసారి ఈ అంశంపై చర్చించాలని నిర్ణయించినట్లు సమాచారం.

**పక్షం రోజుల్లో కొత్త డీసీసీలు**

పార్టీ సంస్థాగత నిర్మాణంలో ప్రధానపాత్ర పోషించే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల నియామకాలను పక్షం రోజుల్లో పూర్తి చేయాలని ఏఐసీసీ నిర్ణయించింది. రాష్ట్రవ్యాప్తంగా పరిశీలకుల నుంచి అందిన నివేదికలు, స్థానిక సమీకరణలు, నేతల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటూ సమర్థులైన వ్యక్తులను అధ్యక్షులుగా నియమించాలని నిర్ణయించారు. ముందునుంచీ చెబుతున్నట్లుగా పార్టీ పదవుల్లోనూ 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తూ, మహిళలకు ప్రాధాన్యమిస్తూ అన్ని వర్గాలవారికి న్యాయం చేయాలని భావిస్తోంది. మీనాక్షి నటరాజన్, రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క, మహేశ్‌కుమార్‌గౌడ్, ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథన్‌లతో కేసీ వేణుగోపాల్ ఇందిరాభవన్‌లో శనివారం సమావేశమై రెండు గంటలపాటు చర్చించారు. రాష్ట్ర పరిశీలకుల నుంచి వచ్చిన పేర్లను ముందుపెట్టుకొని జిల్లాలవారీగా నేతల నుంచి విడివిడిగా అభిప్రాయాలను సేకరించారు.

**కచ్చితంగా ఒక ఓసీ, ఒక బీసీ..**

ఈ భేటీలో ప్రధానంగా జిల్లాలవారీగా పరిశీలనకు వచ్చిన ముగ్గురు అభ్యర్థుల పేర్లపై అభిప్రాయాలను సేకరించినట్లు తెలిసింది. ప్రతి ముగ్గురు పేర్లలో ఒక ఓసీ, ఒక బీసీ ఉన్నారని చెబుతున్నారు. జిల్లాల్లో ఉండే కుల సమీకరణలు, అభ్యర్థి బలాబలాలు, పార్టీపై ఉన్న నిబద్ధతను పరిగణనలోకి తీసుకొని అభ్యర్థిత్వాలపై చర్చించారు.

కొన్ని జిల్లాల నుంచి మంత్రులు, ఎమ్మెల్యేల బంధువులు, మిత్రుల పేర్లు రాగా వాటిని పక్కనపెట్టారని, మరికొన్ని జిల్లాల్లో పార్టీ అధికారంలోకి వచ్చాక కొత్తగా చేరినవారి పేర్లను ప్రత్యేకంగా గుర్తించి జాబితా నుంచి తొలగించారని తెలుస్తోంది. ఇప్పటికే అధ్యక్ష పదవుల్లో ఉన్నవారిని సైతం జాబితాల నుంచి తొలగించి మిగతా పేర్లపైనే ఎక్కువగా చర్చలు జరిగినట్లు తెలిసింది. అభిప్రాయాల సేకరణ ప్రక్రియ పూర్తయిన దృష్ట్యా, ఇందులో 42 శాతం బీసీలు ఉండేలా హైకమాండ్ తన తదుపరి చర్చలు కొనసాగించనుంది. ప్రతి ఉమ్మడి జిల్లాకు ఒక ఓసీ, ఒక బీసీ అధ్యక్షుడు ఉండేలా అభిప్రాయాలు వచ్చినట్లు తెలిసింది. ఈ లెక్కన కచ్చితంగా 9 మంది రెడ్లు, 13–14 మంది బీసీలకు అవకాశం దక్కుతుందని చెబుతున్నారు.

**డీసీసీలకు మరింత స్వేచ్ఛ**

పార్టీ దీర్ఘకాలిక సంస్కరణల్లో భాగంగా జిల్లా యూనిట్లకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. నియోజకవర్గ అభ్యర్థులు మొదలు, పార్టీ, ప్రభుత్వ నియామకాల్లో వారి సూచనల మేరకే పదవుల పంపకాలు, జిల్లా స్థాయి సమస్యలపై పోరాటాలు చేసే స్వేచ్ఛ వారికి ఇచ్చే దిశగా ఈ భేటీలో సమాలోచనలు జరిగినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. సంస్థాగత ఎన్నికల నుంచి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఫలితాలకు డీసీసీలే జవాబుదారీగా ఉండాలని, వారి అభిప్రాయం మేరకు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పార్టీ విధానాల రూపకల్పన ఉండేలా భవిష్యత్తులో నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. 'కేసీతో సంస్థాగత వివరాలపై చర్చించాం. అడిగిన వివరాలు అందించాం. సలహాలు, సంప్రదింపులు జరిపాం'అని తెలిపారు. అయితే, ఎప్పటిలోగా డీసీసీలను ప్రకటిస్తారన్నది మాత్రం చెప్పలేదు. 15 రోజుల్లోగా డీసీసీలను ప్రకటించాలని ఏఐసీసీ భావిస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

# మేం కోవర్టులం కాదు

-మొదటిపేజీ తరువాయి

లొంగిపోతే విప్లవ ద్రోహులుగా పేర్కొనడం చాన్నాళ్లుగా జరుగుతూ వస్తోంది. మాపై కూడా అలాంటి నిందలు వస్తాయని ముందే ఊహించాం. కానీ, ఇటీవల మావోయిస్టు పార్టీకి జరిగిన భారీ నష్టాలకు మేమే కారణమని, మేం కోవర్టులుగా వ్యవహరించామంటూ ఆరోపణలు రావడంతో వివరణ ఇస్తున్నా. నాకు ఏ స్వార్థం లేదు. భయం కూడా లేదు. ప్రస్తుత పరిస్థితులు సాయుధ పోరాటానికి అనుకూలంగా లేనందునే ఈ నిర్ణయం తీసుకున్నాం. ఇప్పటికీ మాలో విప్లవ తత్వం చచ్చిపోలేదు. ప్రజల తరపున పోరాటాలకు సిద్ధంగా ఉన్నాం. అయితే, కార్యాచరణ ప్రకటించేంత అనువైన పరిస్థితులు లేనందున.. పరిస్థితులకు తగ్గట్టు నడుచుకోవడం ముఖ్యం.

**హైదరాబాద్‌లో కూర్చుని ప్రకటనలా?**

ప్రజాస్వామిక వాదులు, పౌర హక్కుల సంఘాల నేతలు హైదరాబాద్‌లో కూర్చుని మాపై ఇష్టారీతిగా ఆరోపణలు చేస్తున్నారు. మేము సైద్ధాంతికంగా మీ అంత బాగా మాట్లాడలేకపోవచ్చు. కానీ, క్షేత్రస్థాయిలో నిలబడి మాట్లాడుతున్నాం. మేము పోరాడుతున్న గడ్డ (దండకారణ్యం)కు వచ్చి నిజాలు తెలుసుకుని మాట్లాడండి. అప్పుడే మేము ఎలాంటి ప్రమాదాలు ఎదుర్కొన్నామో తెలుస్తుంది. అక్కడ (హైదరాబాద్) ఉండి సాయుధ పోరాటం చేయాల్సిందే అని చెబుతున్నారు. చేస్తే ఏమవుతుంది? మా శవాలు తెలంగాణకు వస్తే వాటిపై ఎర్రగుడ్డలు కప్పి ర్యాలీలు తీసి మమ్మల్ని హీరోలను చేస్తారు. కానీ ఇక్కడి(ఛత్తీస్‌గఢ్ మావోయిస్టులు) వారి సంగతేంటి?

**ప్రాణత్యాగం వృధా**

సమీప భవిష్యత్‌లో మన లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంటే తెగించి పోరాటం చేయడంలో తప్పులేదు. అలాంటి పరిస్థితి లేనప్పుడు ప్రాణత్యాగం చేయడం వృధా. విజ్ఞతతో ఆలోచన చేయండి. అనుకూలమైన పరిస్థితుల్లో ఉండి పరిధి దాటి మాట్లాడం పౌరహక్కుల సంఘం నేతలకు సరికాదు. మేము లొంగిపోయినా గుండెకోట్ ఎన్‌కౌంటర్‌లో తప్పించుకున్న మావోయిస్టులు సాయుధ పోరాటం చేయగలరని పౌరహక్కుల నేత గడ్డం లక్ష్మణ్ అంటున్నారు. కానీ, ఆ ఎన్‌కౌంటర్‌లో తప్పించుకున్న వారు కూడా ఇప్పుడు ఇక్కడ నా వెంటే ఉన్నారు. నేనో, సోనూనో చెబితే వచ్చేంత అమాయకులు కారు వారు. క్షేత్రస్థాయిలో పరిస్థితులు తెలియకుండా వాఖ్యలు చేయడం సరికాదు.

**బీఆర్ దాదా ఉద్దేశం అది కాదు..**

ఈ ఏడాది ఏప్రిల్, మే, జూన్‌లో మావోయిస్టులపై ప్రభుత్వం దాడి భీకరంగా ఉంటుందనే అంచనా ఉంది. అందుకే మార్చి 28న శాంతిచర్చల కోసం కేంద్ర కమిటీ తరఫున మన పార్టీ నాటి జనరల్ సెక్రటరీ బీఆర్ దాదా (నంబాల కేశవరావు) అనుమతితో లేఖ రాశాం. ఆ తర్వాత ప్రక్రియను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు నేను లేఖలు, ఇంటర్వ్యూ ఇచ్చాను. కానీ, ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాలేదు. దీంతో నేనేమైనా తొందరపడ్డానా అని తెలుసుకునేందుకు వ్యక్తిగతంగా బీఆర్ దాదాతో చర్చించాను. ఈ సందర్భంగా 'మనం తప్పు చేయలేదు. సరైన దిశలోనే ఉన్నాం. కేంద్ర కమిటీ అంతా కూర్చుని నిర్ణయం తీసుకోవాల్సింది. అలాంటి పరిస్థితి లేనప్పుడు ప్రత్యామ్నాయ మార్గం చూడాలి'అని కూడా అన్నారు. దీనికి సంబంధించి నా దగ్గర సాక్ష్యాలు ఉన్నాయి. ఈ అంశంపై చివరిసారి మే 18న బీర్ దాదా నుంచి నాకు లేఖ వచ్చింది. ఈ లేఖ పంపిన రెండు గంటల తర్వాతే 'గుండెకోట్ ఆపరేషన్'మొదలైంది.

**కమ్యూనికేషన్ గ్యాప్ ఉంది**

శాంతిచర్చల విషయంలో దండకారణ్యంలో అందుబాటులో ఉన్న కేంద్ర కమిటీ సభ్యుల మధ్య చర్చ జరిగింది. ఇందులో దక్షిణ బస్తర్‌లో ఉన్న కామ్రేడ్లకు సమాచారం అందకముందే శాంతి చర్చల ప్రకటన వచ్చినట్టుంది. ఇక్కడ మా మాధ్య గ్యాప్ ఏర్పడింది. శాంతిచర్చల ప్రకటన మా నుంచి వచ్చినా ప్రభుత్వం నుంచి దాడులు ఆగలేదు. దీంతో ఆత్మరక్షణ కోసం మనం ఆయుధం పట్టవచ్చు అంటూ మే 13న బీఆర్ దాదా మరో లేఖ పంపారు. ప్రస్తుతం ఈ లేఖను చూపించి బీఆర్ దాదా సాయుధ పోరాటానికి అనుకూలమనే వాదనను తెర మీదకు తెస్తున్నారు. ఆత్మరక్షణ కోసం ఆయుధాలు పట్టుకోమనే బీఆర్ దాదా చెప్పారు తప్పితే అప్పటి వరకు శాంతి చర్చలు, కాల్పుల విరమణ, సాయుధ పోరాటంపై వంటి అంశాల్లో తన అభిప్రాయం మార్చుకున్నట్టు కాదు. 'సాయుధ పోరాటం'విషయంపై నాతో పాటు మరో పొలిట్‌బ్యూరో సభ్యుడు దేవ్‌జీ (తిప్పిరి తిరుపతి)కి కూడా బీఆర్ దాదా లేఖ రాశారు. అందులో విషయాలను ఎందుకు బయటపెట్టడం లేదు.

**మల్లోజులతో టచ్‌లో లేను**

సోను (మల్లోజుల వేణుగోపాల్)తో నేను టచ్‌లో లేను. ఆగస్టుతో పాటు అక్టోబర్ 7వ తేదీన కేవలం రెండు సార్లే ఆయనను కలిశాను. సాయుధ పోరాటం చేయాలనే ఎస్‌జెడ్‌సీ సభ్యుడి సమక్షంలోనే బహిరంగంగా ప్రజాస్వామ్యబద్ధంగా నేను, సోను చర్చ జరిపాం. అందరి అభిప్రాయాల కోసం సెప్టెంబర్ 13 వరకు ఎదురు చూశాం. ఆ తర్వాత సాయుధ పోరాట విరమణ ప్రకటన వచ్చింది. ఈ విషయంలో సాధ్యమైనంత వరకు పార్టీ పద్ధతులు పాటించేందుకు ప్రయత్నించాం అని వివరించారు.

# ఉద్యమకారులకు అన్యాయం

-మొదటిపేజీ తరువాయి

ఉద్యమకారులకు చేతులెత్తి నమస్కరించి క్షమాపణలు చెబుతున్నా" అని జాగృతి అధ్యక్షురాలు కవిత పేర్కొన్నారు. అమరవీరుల కుటుంబాలు, ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకు పోరు సాగిస్తామని స్పష్టం చేశారు. జాగృతి జనం బాట ప్రారంభోత్సవం సందర్భంగా శనివారం గన్‌పార్క్‌లోని అమరవీరుల స్తూపం వద్ద ఆమె నివాళులర్పించారు. అనంతరం నిజామాబాద్‌లోని జాగృతి కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశమై మాట్లాడారు. మహిళలు, రైతులు, యువకులు, నిరుద్యోగులు, కార్మికులు ఇలా అన్ని వర్గాలకు మేలు జరగాలని తెలంగాణ సాధించుకున్నాం. కానీ అన్ని వర్గాలకు న్యాయం జరిగిందా అంటే.. జరగలేదనే చాలా మంది చెబుతున్నారు. అందరూ బాగుండాలంటే సామాజిక తెలంగాణ రావాలి. ప్రతి ఒక్కరికీ సమానంగా రాజకీయ, ఆర్థిక పరమైన అవకాశాలు దక్కాలి" అని అభిప్రాయపడ్డారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో తాను మంత్రిగా లేకపోయినా.. అమరవీరుల కుటుంబాలాకు ఇంకో రూపంలోనైనా డబ్బులు ఇవ్వాలని అంతర్గత వేదికల్లో చెప్పానని వెల్లడించారు. తెలంగాణ ఉద్యమంలో 1200 మంది అమరులైతే.. 580 మందికి మాత్రమే రూ.10లక్షల చొప్పున సాయం, ఉద్యోగాలను కల్పించారని గుర్తు చేశారు. మిగతా వారికి న్యాయం జరిగేలా కాంగ్రెస్ సర్కారుపై జంగ్ సైరన్ పూరిస్తానన్నారు. ఒక్కో అమరవీరుడి కుటుంబానికి రూ.కోటి చొప్పున ఆర్థిక సాయం అందజేయాలని



డిమాండ్ చేశారు. ఉద్యమకారుల జాబితాను ప్రజాదర్బార్‌లో తయారు చేద్దామని, అందరికీ పెన్షన్ వచ్చే దాకా విరామం లేకుండా పోరాడతానని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పేరుతో ఇప్పటికీ ఉద్యమకారులు ఉద్యమిస్తుండడం బాధాకరమన్నారు. 95శాతం ఉద్యోగాలు రాష్ట్ర ప్రజలకే దక్కాలని తెచ్చుకున్న రాష్ట్రపతి ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ.. హరియాణా, ఆంధ్ర రాష్ట్రాలకు వారికి ఉద్యోగాలు ఇవ్వడం దుర్మార్గమన్నారు. అమరుల ఆశయ సాధన కోసమే జాగృతి పక్షాన జనం బాట పట్టానని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వానికి తెలంగాణ సోయి లేదని, తెలంగాణ తల్లి చేతుల్లోంచి బతుకమ్మను తీసేయడం మహిళల గుండెల్ని మెలి పెట్టినట్లైందని పేర్కొన్నారు. మళ్లీ తెలంగాణ తల్లి చేతుల్లోకి బతుకమ్మ వచ్చే వరకు పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు.

**నా ఓటమికి కుట్ర జరిగింది.. నిజం కాదా?**

2019 పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్‌లో తన ఓటమికి కుట్ర జరిగిన మాట వాస్తవం కాదా? అని కవిత ప్రశ్నించారు. 20ఏళ్లు కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ కోసం పని చేశానని, ఇంటి గుట్టు బయట పెట్టి కుట్ర చేసి తనను బయటకు పంపించారని ఆరోపించారు. ఇప్పుడు తన దారి తాను వెతుక్కుంటున్నానని, నిజామాబాద్ జిల్లా బిడ్డగా, కోడలిగా ప్రజల ఆశీర్వాదం కోసం వచ్చానని తెలిపారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లయినా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు రూ.2500 ఇవ్వడం లేదని, నిరుద్యోగులను చిన్నచూపు చూస్తోందని మండిపడ్డారు. సామాజిక తెలంగాణ సాధించుకున్నప్పుడే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. కాగా, ఎస్సారెస్పీ ఎగువ భాగంలో వరదతో పంటలు నీట మునగడానికి ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులే కారణమని కవిత విమర్శించారు. ఎస్సారెస్పీ నుంచి సకాలంలో దిగువకు నీటిని విడుదల చేయకపోవడం వల్లే పంటలు నీట మునిగాయన్నారు. నవీపేటలో దెబ్బతిన్న పంటలకు ఎకరాకు రూ.50వేల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

# గనుల శాఖలో బదిలీల పర్వం

హైదరాబాద్

రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖలో తరచూ బదిలీల పర్వం కొనసాగుతోంది. గత 22 నెలల్లో గనుల శాఖతోపాటు అనుబంధ డైరెక్టరేట్, ఖనిజాభివృద్ధి సంస్థలో భారీగా ఉన్నతాధికారులపై బదిలీ వేటు పడింది. పూర్తి అదనపు బాధ్యతల పేరిట ఇన్‌చార్జి అధికారుల పాలనే కొనసాగుతోంది. రాజకీయ ఒత్తిళ్లు, ఆదాయ లక్ష్యాలను చేరుకోకపోవడం, వివాదాస్పద పనితీరు, బాధ్యతలపై పట్టు లేకపోవడం తదితర కారణాలతో తరచూ అధికారుల మార్పిడి జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ పరిణామం ఆ శాఖలో విధాన నిర్ణయాల్లో జాప్యానికి కారణం కావడంతోపాటు ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన ఆదాయంపైనా ప్రతికూల ప్రభావం చూపుతోంది.

**రాజకీయ ఒత్తిళ్లే అసలు కారణం?**

పాలనాపరమైన మార్పుల్లో భాగంగా జరగాల్సిన అధికారుల బదిలీల వెనుక రాజకీయ కారణాలే బలంగా ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. 2024%–%25 ఆర్థిక సంవత్సరంలో రూ. 5 వేల కోట్ల ఆదాయాన్ని ప్రభుత్వం ఈ శాఖకు లక్ష్యం నిర్దేశించగా అందులో సుమారు రూ. 1,200 కోట్ల మేర ఆదాయం తగ్గింది. గ్రానైట్, లైమ్‌స్టోన్ లీజుల అక్రమాలను అరికట్టి జరిమానా రూపంలో ఖజానాకు భారీ ఆదాయం సమకూర్చాలనే లక్ష్యం నెరవేరకపోవడం కొందరు అధికారుల బదిలీకి దారితీసినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లో గ్రానైట్ వ్యవహారాలు, ఉమ్మడి నిజామాబాద్, వరంగల్ జిల్లాల్లో ఇసుక వెలికితీత, విక్రయాలు, రవాణాలో అక్రమాలు అధికారుల బదిలీల్లో కీలకంగా మారాయని తెలిసింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన అధికార పార్టీ నేతలు ఇసుక క్వారీల లీజ్‌ల కోసం చేసిన ఒత్తిళ్ల వల్ల టీజీఎండీసీ నుంచి ఒకరిద్దరు అధికారులు నిష్క్రమించినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి.

**ప్రిన్సిపల్ సెక్రటరీ నుంచి డైరెక్టర్ దాకా..!**

2024 జనవరిలో గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజన్ బదిలీతో మహేశ్ దత్ ఎక్కా బదిలీపై వచ్చారు. కేవలం కొన్ని నెలల వ్యవధిలోనే ఎక్కా స్థానంలో గనుల శాఖ కార్యదర్శిగా సురేంద్ర మోహన్ బాధ్యతలు చేపట్టారు. సురేంద్ర మోహన్ బదిలీతో ప్రస్తుతం పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న ఎన్.శ్రీధర్ ఈ ఏడాది జనవరి నుంచి గనులు, భూగర్భ వనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా పూర్తి అదనపు బాధ్యతలు (ఎఫ్ఏసీ) నిర్వర్తిస్తున్నారు. గనుల శాఖ డైరెక్టర్ స్థానంలో గత 22 నెలల్లో ఆరుగురు అధికారులు మారారు.

కొత్త ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గనుల శాఖ డైరెక్టర్‌గా ఉన్న పి.కాత్యాయనీదేవి స్థానంలో 2024 జనవరిలో బీవీఆర్ సుశీల్‌కుమార్‌ను నియమించారు. అదే ఏడాది సెప్టెంబర్‌లో కె.సురేంద్ర మోహన్, డిసెంబర్‌లో కె.శశాంక డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆరు నెలలు తిరగక ముందే శశాంక స్థానంలో ప్రస్తుతం టూరిజం కార్పొరేషన్ వీసీ, ఎండీగా ఉన్న క్రాంతి వల్లూరును ఇన్‌చార్జిగా నియమించారు. తాజాగా ఈ నెల 20న వల్లూరు క్రాంతిని గనుల శాఖ డైరెక్టర్ పదవి నుంచి తప్పిస్తూ ఐటీ శాఖ డిప్యూటీ సెక్రటరీ భవేశ్ మిశ్రాకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. మరోవైపు గత ఏడాది ఆగస్టులో రిటైరైన బీవీఆర్ సుశీల్ కుమార్ గతేడాది అక్టోబర్‌లో టీజీఎండీసీ వీసీ, ఎండీగా రెండేళ్లపాటు ఉండేలా ప్రత్యేక నియామకంపై వచ్చారు. కానీ స్వల్ప వ్యవధిలోనే ఆయన్ను గనుల శాఖ డైరెక్టర్‌గా బదిలీ చేశారు. తాజాగా రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖ ప్రత్యేక అధికారిగా (ఓఎస్డీ)గా నియమిస్తూ ఈ ఏడాది మేలో నియమితులయ్యారు. రిటైరైన అధికారికి ఏడాదిలోపే మూడుసార్లు స్థానచలనం కలగడం చర్చనీయాంశమైంది.

# మీరు మారరా

-మొదటిపేజీ తరువాయి

తెలిసింది. "శాఖలకు అధిపతులుగా మీరే అన్ని అంశాలను గమనించుకుంటూ వెళ్లాలి కదా. మీరే ఇలా అలసత్వంగా, సమన్వయం లేకుండా వ్యవహరిస్తే ఎలా? చెత్త సేకరణ విషయం కూడా నేను చెప్పేదాకా వచ్చిందంటే మీరు ఎలా పని చేస్తున్నారో అర్థమవుతుందా" అంటూ చీవాట్లు పెట్టినట్లు సమాచారం. ఇక, సీఎం రేవంత్ పర్యవేక్షిస్తున్న మంత్రిత్వ శాఖల అధికారులపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తినట్లు తెలిసింది. 'ఏంటి మారరా.. తీరు మార్చుకోండి' అంటూ ఘాటుగా హెచ్చరించినట్లు సమాచారం.

**హైదరాబాద్‌లో చెత్త కనబడకూడదు!**

ఇటీవల నిర్వహించిన సమీక్షలో హైదరాబాద్‌లో ఎటు చూసినా చెత్త కనబడుతోందని, ఆ పరిస్థితి ఎందుకొచ్చిందని ఆ శాఖ ముఖ్య అధికారిని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇక నుంచి హైదరాబాద్‌లో రోడ్లపై చెత్త కనబడకూడదని, ఇప్పుడు అవలంబిస్తున్న విధానం కన్నా మెరుగైన విధానం తీసుకురావాలని ఆదేశించారు. అభివృద్ధి కార్యక్రమాల విషయంలో లోతుగా అధ్యయనం చేస్తున్నారా? లేదా? అంటూ అసహనం వ్యక్తం చేశారు. రెండు, మూడు శాఖల సమన్వయంతో సంయుక్తంగా చేపట్టాల్సిన పనుల్లో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందని, కనీసం శాఖల మధ్య సమన్వయం చేసుకోలేరా? అని చురకలు అంటిచినట్లు తెలిసింది. హైదరాబాద్‌లో నిర్మిస్తున్న తెలంగాణ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ సైన్సెస్ (టిమ్స్) ఆస్పత్రులు, వరంగల్‌లో నిర్మిస్తున్న సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రికి సంబంధించి అధికారులు సమర్పించిన నివేదికపై సీఎం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గత సమీక్షలో ఇచ్చిన నివేదికనే మళ్లీ ఇచ్చారని, మరీ ఇంత నిర్లక్ష్యంగా ఉంటారా? ఇప్పటిదాకా ఒక్క సారైనా క్షేత్ర స్థాయిలో పరిశీలించలేదా? అని నిలదీశారు. ఉస్మానియా ఆస్పత్రి పనుల విషయంలో నిర్మాణ స్థలంలో ఉన్న ఓ పెట్రోల్ బంకును ఖాళీ చేయించి ఆ స్థలాన్ని అలాగే ఉంచడం పట్ల సీఎం ఆగ్రహం వ్యక్తం



చేశారు. ఆ స్థలాన్ని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని, ఫెన్సింగ్ ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. ఆ స్థలం ఖాళీగా ఉండడంతో లీజుకు ఇస్తారేమోనని కొందరు పైరవీలు చేయిస్తున్నారని ప్రస్తావించారు. తక్షణమే ఆ స్థలాన్ని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకునేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య శాఖల మధ్య సమన్వయం కొరవడిందని, నిర్మాణ పనులు, యంత్రాలు అమర్చే పనుల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. ఆస్పత్రిలో ఆపరేషన్ థియేటర్లు, ఇతరత్రా యంత్రాలు బిగించేందుకు ముందుగానే నిర్మాణాలు చేపట్టాలని, అంతా పూర్తయ్యాక మళ్లీ కూలగొట్టడం, మరమ్మతులు చేయడం మానుకోవాలని సూచించారు. ఆస్పత్రుల్లో యంత్రాల విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.

**తీరు మార్చుకోవాలని సూచించినా..**

రాష్ట్రంలో కొందరు ఐఏఎస్ అధికారుల తీరు తీవ్ర చర్చనీయాంశంగా మారుతోంది. తీరు మార్చుకోవాలని, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్య క్రమాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ సూచిస్తున్నా.. అధికారులు ఏమాత్రం మారడం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సంక్షేమ పథకాల ప్రారంభోత్సవం సందర్భంగా హడావుడి చేయడం తప్పితే.. ఆ తర్వాత వాటిని పెద్దగా పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఒకవైపు సీఎం, మరోవైపు సీఎస్, సీఎంవో అధికారులు ఎన్ని సూచనలు చేస్తున్నా.. అటు కలెక్టర్లు, ఇటు రాష్ట్రస్థాయి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే వాదన వినిపిస్తోంది. కొన్ని శాఖల సమీక్షల సందర్భంగా అధికారుల నిర్లక్ష్యం, అలసత్వం గురించి స్వయంగా సీఎం మాట్లాడుతుంటే మిగిలిన అధికారులంతా ఇదంతా ఎప్పుడు జరిగిందన్నట్టుగా ఆశ్చర్యం వ్యక్తం చేస్తుండడం గమనార్హం. పనితీరు మార్చుకోని అధికారులపై బదిలీ వేటు వేస్తున్నా.. వారి తీరు మారకపోవడం గమనార్హం.

# జీవితబీమా.. అదానీకి ధీమా!

**న్యూఢిల్లీ**

ఆప్త మిత్రుడు అదానీని, అప్పుల్లో ఉన్న ఆయన కంపెనీలను ఆర్థికంగా కాపాడేందుకు సామాన్యుల సొమ్మును రిస్క్‌లో పెట్టడానికి మోదీ ప్రభుత్వం సిద్ధపడిందా? అవినీతి ఆరోపణలను ఎదుర్కొంటున్న అదానీ కంపెనీలకు రుణాలు ఇచ్చేందుకు విదేశీ బ్యాంకులు ముందుకు రాకపోవడంతో.. ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం ఎల్‌ఐసీని బలి పెట్టాలనుకొన్నదా? ఇందుకుగానూ చెమటోడ్చి సామాన్యులు దాచుకొన్న డబ్బులను దుర్వినియోగం చేయాలనుకొన్నదా? అదానీ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టాలని ఎల్‌ఐసీపై ఆర్థిక శాఖ అధికారులు ఒత్తిళ్లు తీసుకొచ్చినట్టు అమెరికాకు చెందిన ప్రఖ్యాత దినపత్రిక 'ది వాషింగ్టన్ పోస్ట్' తాజా కథనంలో వెల్లడించడం ఈ అనుమానాలకు బలాన్ని చేకూరుస్తున్నది.అదానీ గ్రూప్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టాలంటూ కేంద్ర ఆర్థిక శాఖకు చెందిన కొందరు ఉన్నతాధికారులు ఎల్‌ఐసీపై ఒత్తిళ్లు తీసుకొచ్చినట్టు 'ది వాషింగ్టన్ పోస్ట్' పత్రిక పేర్కొంది.

హిండెన్‌బర్గ్ రీసెర్చ్ రిపోర్ట్, సోలార్ పవర్ ప్లాంట్ ప్రాజెక్టు కాంట్రాక్టులకు సంబంధించి అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అదానీ గ్రూప్ కంపెనీల్లో పెట్టుబడులు రిస్క్‌తో కూడుకొన్నవే. ఈ విషయం తెలిసినప్పటికీ కేంద్ర ప్రభుత్వ అధికారులు పెట్టుబడులపై ముందుకే వెళ్లినట్టు పత్రిక తెలిపింది. ఈ క్రమంలోనే ఎల్‌ఐసీ నుంచి దాదాపు 390 కోట్ల డాలర్ల (రూ.34,251 కోట్ల) నిధులను అదానీ గ్రూప్‌లో పెట్టుబడులుగా పెట్టాలన్న ప్రతిపాదనలకు గత మేలో కేంద్ర ఆర్థిక శాఖ హడావుడిగా ఆమోదం తెలిపినట్టు పత్రిక వెల్లడించింది. అదానీ కంపెనీ కొన్ని రుణాలను డాలర్ల రూపంలో చెల్లించాల్సి రావడంతోనే ఈ ప్రతిపాదన తెర మీదకు వచ్చినట్టు వాషింగ్టన్ పోస్ట్ జర్నలిస్టులు ప్రాంశు వర్మ, రవి నాయర్ తమ కథనంలో తెలిపారు. అదానీ గ్రూప్ కంపెనీలలో ఈక్విటీని పెంచడానికి ఎల్‌ఐసీ నిధులను ఉపయోగించాలని కూడా అధికారులు సిఫార్సు చేసినట్లు పత్రిక ఈ సందర్భంగా తెలిపింది.

**ఇక్కడ కథ మొదలైంది**

భారత్‌లో భారీ సోలార్ ఎనర్జీ ప్రాజెక్టులు చేపట్టడానికి 2021లో అదానీ గ్రూప్ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ క్రమంలో ఎలాంటి పోటీ లేకుండా కాంట్రాక్ట్ టెండర్లు దక్కించుకోవడానికి ఏపీ, ఒడిశా, తమిళనాడు, జమ్ముకశ్మీర్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోని ఉన్నతాధికారులకు అదానీ గ్రూప్ ప్రతినిధులు రూ.2,238 కోట్ల మేర లంచాలు ఆఫర్ చేశారు. ఈ మేరకు అమెరికాకు చెందిన ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) తన ఆరోపణల్లో వెల్లడించింది. తద్వారా వచ్చే 20 ఏండ్లలో కనిష్ఠంగా 2 బిలియన్ డాలర్లను లబ్ధి పొందేందుకు అదానీ గ్రూప్ ప్రణాళికలు సిద్ధం చేసినట్టు ఆరోపించింది. ఈ లంచం సొమ్మును సేకరించడానికి అమెరికాలోని బ్యాంకులు, పెట్టుబడిదారులకు తప్పుడు సమాచారం ఇచ్చి మోసపుచ్చే ప్రయత్నాలు చేసినట్టు తెలిపింది. ఈ కేసులో నిందితులు ఎఫ్‌బీఐతోపాటు తమ దర్యాప్తును అడ్డుకోవడానికి కూడా కుట్ర పన్నినట్టు అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్‌చేంజ్ కమిషన్(ఎస్ఈసీ) ఆరోపించింది. ఈ కేసు ఇంకా కొనసాగుతున్నది. దీంతో అదానీ గ్రూప్ కంపెనీలకు రుణాలు ఇచ్చేందుకు విదేశీ బ్యాంకులు ఏవీ ముందుకు రాలేదు. అప్పుల భారం పెరిగిపోయింది. ఈ క్రమంలోనే అదానీ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టాలని ఎల్‌ఐసీపై ఆర్థిక శాఖ వర్గాలు ఒత్తిళ్లు తెచ్చినట్టు 'వాషింగ్టన్ పోస్ట్' కథనాన్ని బట్టి అర్థమవుతున్నది.

**ఎన్‌సీడీ జారీ అందుకేనా?**

అదానీ గ్రూప్ బకాయిపడ్డ రుణాలను డాలర్ల రూపంలో చెల్లించాల్సిన అవసరం ఏర్పడిందని, ఈ క్రమంలోనే ఎల్‌ఐసీపై ఒత్తిళ్లు వచ్చాయని 'వాషింగ్టన్ పోస్ట్' తన కథనంలో వెల్లడించింది. ఇదిలా ఉండగా ఈ ఏడాది మే నెలలో గౌతమ్ అదానీకి చెందిన అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ (ఏపీసెజ్) రూ. 5 వేల కోట్లకుపైగా విలువైన నాన్ కన్వర్టబుల్ డిబెంచర్లను (ఎన్‌సీడీ) జారీ చేసింది. వాటిని ఎల్‌ఐసీ పూర్తిగా సబ్‌స్క్రైబ్ చేయడం అప్పట్లో సంచలనంగా మారింది. ఈ మొత్తాన్ని ఎల్‌ఐసీ డాలర్ల రూపంలో చెల్లించినట్టు సమాచారం. అంటే, ఎన్‌సీడీ ద్వారా సమకూరిన ఎల్‌ఐసీ డబ్బును.. అదానీ కంపెనీ డాలర్ల రూపంలో రుణాల కోసం మళ్లించిందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మే 30న అదానీ కంపెనీ ఎన్‌సీడీని జారీ చేయడం, వాటిని పూర్తిగా ఎల్‌ఐసీ సబ్‌స్క్రైబ్ చేయడం కేంద్రం ఒత్తిళ్లలో భాగమేనా? అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా మోదీ ప్రభుత్వ చర్యలతో ఎల్‌ఐసీలో సామాన్యులు దాచుకొన్న సొమ్ము రిస్క్‌లో పడినట్టేనని ఆర్థిక రంగ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సామాన్యుల సొమ్ముతో మోదీ ప్రభుత్వం ఒక రకంగా జూదమే ఆడిందని మండిపడుతున్నారు.

**ఏ ఆధారాలతో పత్రిక ఇలా రాసింది?**

ఎల్‌ఐసీ, కేంద్ర ఆర్థిక శాఖకు చెందిన బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్‌కు నోడల్ డిపార్ట్‌మెంట్‌గా వ్యవహరించే డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (డీఎఫ్ఎస్) నుంచి పొందిన కొన్ని విలువైన పత్రాల ఆధారంగా వాషింగ్టన్ పోస్ట్ ఈ పరిశోధన సాగించింది. ఈ ఏజెన్సీలకు చెందిన మాజీ అధికారులు, ప్రస్తుత ఉన్నతాధికారులు, అదానీ గ్రూప్ ఆర్థిక వ్యవహారాలు పర్యవేక్షించే మూడు బ్యాంకులకు చెందిన అధికారులను ఇంటర్వ్యూ చేసి వాషింగ్టన్ పోస్ట్ ఈ కథనాన్ని ప్రచురించింది.

**ఒత్తిళ్లు లేవు: ఎల్‌ఐసీ**

అదానీ గ్రూప్‌లో పెట్టుబడులపై తమది స్వతంత్ర నిర్ణయమని, ఇందులో ఎవరి ఒత్తిళ్లూ లేవని ఎల్‌ఐసీ స్పష్టం చేసింది. 'వాషింగ్టన్ పోస్ట్' ఆరోపణలు నిరాధారమని, పెట్టుబడులపై తమదే తుది నిర్ణయమని పేర్కొంది. ఇందులో కేంద్ర ఆర్థిక శాఖగానీ ఇతరుల ప్రమేయంగానీ ఏమీ లేవని వెల్లడించింది. 'వాషింగ్టన్ పోస్ట్' ఆరోపణలు అవాస్తవమని అదానీ గ్రూప్ కూడా ఒక ప్రకటనలో వెల్లడించింది. కాగా, 30 కోట్ల మంది ఎల్‌ఐసీ పాలసీదారుల సేవింగ్స్‌ను కేంద్ర ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని విపక్ష కాంగ్రెస్ మండిపడింది. ఈ ఉదంతంపై పార్లమెంట్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేసింది. అయితే, ఈ ఉదంతంపై కేంద్రం ఇంకా స్పందించాల్సి ఉన్నది.

# 12,000 ప్రత్యేక రైళ్లు ఎక్కడ

**న్యూఢిల్లీ:** పండుగల సీజన్‌లో రైళ్ల ఏర్పాట్లపై కేంద్రాన్ని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఘాటుగా విమర్శించారు. ముఖ్యంగా ఛఠ్ పండుగ కోసం బిహార్‌కు వెళ్లే వలస కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన ప్రస్తావించారు. కొన్ని రైళ్లు సామర్థ్యానికి మించి 200 శాతం కెపాసిటీతో నడుస్తున్నాయని, కేంద్రంలోనూ, బిహార్‌లోనూ అధికారంలో ఉన్న 'డబుల్ ఇంజన్' ప్రభుత్వం పనితీరు ఇదేనా అని నిలదీశారు. పండుగ సీజన్‌లో 12,000 ప్రత్యేక రైళ్లు నడుపుతున్నామని ఇచ్చిన వాగ్దానం ఏమైందని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ప్రశ్నించారు. ఇందుకు సంబంధించిన వీడియోను కూడా పోస్ట్ చేశారు.

'బిహార్‌కు వెళ్లే రైళ్లు కిక్కిరిసిపోతున్నాయి. టిక్కెట్లు దొరకడం అసాధ్యంగా మారింది. ప్రయాణం అత్యంత అమానవీయంగా మారింది. పండుగ సీజన్‌లో అమానవీయంగా ప్రయాణికుల ను తీసుకు వెళ్తున్నారు. చాలా రైళ్లు 200 శాతం సామర్థ్యంతో నడుపుతున్నారు. జనం డోర్లు పట్టుకుని వేలాడుతున్నారు, చివరకు రూఫ్‌టాప్‌పై కూడా ప్రయాణిస్తున్నారు. ఎన్డీయే వంచన రాజకీయాలు, ఉద్దేశాలకు ఇది సజీవ నిదర్శనం" అని రాహుల్ ఆ ట్వీట్‌లో విమర్శించారు. కేంద్రంలో, బిహార్‌లో అధికారంలో ఉన్న డబుల్ ఇంజన్ గవర్నమెంట్ పనితీరుపై విమర్శలు గుప్పించారు. 'మీరు చెప్పిన 12,000 ప్రత్యేక రైళు ఎక్కడ? ప్రతి ఏడాది పరిస్థితులు ఎందుకు విషమిస్తున్నాయి? రాష్ట్రంలో (బిహార్) ఉద్యోగాలు, గౌరవప్రదమైన జీవనం ఉండే వాళ్లు ఉపాధి కోసం వేల కిలోమీటర్లు ఎందుకు వెళ్తారు? ఇది ప్రయాణికుల నిస్సహాయతకు మాత్రమే కాదు.. ఎన్డీయే





వంచన రాజకీయాలకు ప్రత్యక్ష నిదర్శనం' అని రాహుల్ తప్పుపట్టారు.

**12,011 ప్రత్యేక రైళ్లు**

పండుగల సీజన్ రద్దీని దృష్టిలో పెట్టుకుని అక్టోబర్ 1వ తేదీ నుంచి నవంబర్ 30 వరకూ 12,011 ప్రత్యేక రైళ్ల ట్రిప్‌లు నడపనున్నట్టు రైల్వే మంత్రిత్వ శాఖ గత బుధవారంనాడు ప్రకటించింది. ప్రతి రోజూ సుమారు 196 ప్రత్యేక రైళ్లు దేశవ్యాప్తంగా నడుస్తాయని తెలిపింది. అధికారుల సమాచారం ప్రకారం, అక్టోబర్ 18న గరిష్టంగా 280 రైళ్లను నడపగా, అక్టోబర్ 8న కనిష్టంగా 166 రైళ్లు నడిపారు.

# బీఎంసీ ఎన్నికలపై బీజేపీ కసరత్తు

**ముంబై:** త్వరలో జరుగనున్న ప్రతిష్టాత్మక బ్రిహాన్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై బీజేపీ కసరత్తు ప్రారంభించింది. మహాయుతి కూటమిలో భాగంగా 140 నుంచి 150 సీట్లలో పోటీ చేయా లని కమలనాథుల ఆలోచనగా ఉంది. బీజేపీ భాగస్వామ్య పార్టీ అయిన ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేన 70 నుంచి 80 సీట్లలో పోటీ చేసే అవకాశాలున్నాయి. శివసేన (యూబీటీ), కాంగ్రెస్, ఎన్‌సీపీ (శరద్ పవార్)తో కూడిన 'మహా వికాస్ అఘాడి'లో అంతర్గత విభేదాలున్నాయని, దీనిని అవకాశంగా మలుచుకుని ఎంవీఏకు సంప్రదాయంగా పట్టున్న ప్రాంతాల్లో పాగా వేయాలని బీజేపీ ఆలోచనగా ఉంది. ఇందుకు అనుగుణంగా బూత్ మేనేజిమెంట్, ఓటర్లను నేరుగా కలుసుకోవడం, స్థానిక సమస్యలపై ముంబై బీజేపీ యూనిట్ దృష్టి సారించింది. కూటమి భాగస్వామ్య నేతలు ఐకమత్యంగా ఉండాలని, ఎలాంటి ప్రకటనలు చేయకుండా సంయమనం పాటించాలని, అంతర్గత విభేదాలకు



తావీయరాదని ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే మహాయుతి కూటమి నేతలకు విజ్ఞప్తి చేశారు. బీఎంసీ ఎన్నికలు ఇటు మహాయుతి కూటమితో పాటు ఉద్ధవ్ థాక్రే సారథ్యంలోని మహా వికాస్ అఘాడికి కూడా కీలకమే. ముంబై మున్సిపల్ పవర్ డైనమిక్స్ ప్రభావం 2029లో జరిగే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపైన కూడా ఉంటుందని పరిశీలకుల అభిప్రాయంగా ఉంది. బీఎంసీ ఎన్నికల్లో థాక్రే సోదరులు ఉద్ధవ్ థాక్రే, రాజ్ థాక్రే పొత్తు పెట్టుకుంటారనే బలమైన అంచనాలు ఉన్నాయి. ఇదే సమయంలో బీజేపీ సైతం ఒంటరిగా పోటీకి వెళ్లాలని అనుకోవడం లేదు. హిందుత్వ ఓట్లు, ప్రభుత్వ అనుకూల ఓట్లు చీలకుండా మహాయుతి భాగస్వామ్య పార్టీలతోనే కలిసి వెళ్లాలని భావిస్తోంది. వేర్వేరుగా పోటీ చేస్తే ఎంవీఏకు, ముఖ్యంగా మరాఠీల ప్రభావం ఎక్కువగా కనిపించే రాజ్ థాకరే ఎంఎన్ఎస్‌కు లబ్ధి చేకూరే అవకాశం ఉందని బీజేపీ సీనియర్ నేత ఒకరు వ్యాఖ్యానించారు. మరాఠీల ఓట్లు, మైనారిటీ కమ్యూనిటీ ఓట్లను థాక్రే కూటమి ఆకర్షించే అవకాశాలు ఉన్నాయని, బీజేపీ ప్రధాన ఓటు బ్యాంకుగా అగ్రవర్ణాల వాణిజ్య వర్గాలు, నార్త్ ఇండియన్లు, గుజరాతీలు ఉన్నారని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ఐక్యత, సమన్వయంతో బీఎంసీ ఎన్నికల్లో మహాయుతి సత్తా చాటాలని బీజేపీ వ్యూహరచనగా ఉంది.

## భూగర్భంలో రయ్ రయ్..

ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న దుబాయ్ ప్రజలకు అక్కడి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. భూగర్భంలో అండర్‌గ్రౌండ్ లూప్ ట్రాన్సిట్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయడానికి ఆమోదముద్ర వేసింది. పారిశ్రామికవేత్త ఎలాన్ మస్క్‌కు చెందిన బోరింగ్ కంపెనీ అమెరికా బయట చేపడుతున్న మొదటి ప్రాజెక్టు ఇదే. వచ్చే ఏడాది తొలిదశ పనులు పూర్తవనున్నట్టు కంపెనీ ప్రతినిధులు చెప్పారు.

**ఎందుకు ఈ ప్రాజెక్టు?**

దుబాయ్ వంటి దేశాల్లో ఇసుక తుఫాన్లు ఎక్కువ. విపరీతమైన వేడి, ఉక్కబోత.. బస్సులు, రైలు ప్రయాణాలను మరింత కఠినతరం చేస్తున్నాయి. పైగా పెరిగిన జనాభాతో ట్రాఫిక్ సమస్యలు దీనికి అదనం. దీంతో భూగర్భంలో అండర్‌గ్రౌండ్ లూప్ ట్రాన్సిట్ సిస్టమ్‌ను తీసుకురావాలని అక్కడి ప్రభుత్వం నిర్ణయించింది. గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే ఎలక్ట్రిక్ వాహనాలు గంటలో 20 వేల మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చనున్నాయి. ప్రాజెక్టు మొత్తంగా పూర్తయితే గంటకు లక్ష మంది ప్రయాణించే వెసులుబాటు కలగనున్నట్టు అధికారులు తెలిపారు.

లాభాలేమిటంటే?

ఎలక్ట్రిక్ ఆధారితంగా నడిచే ప్రాజెక్టు కావడంతో ఇది పర్యావరణానికి హితకారిణిగా ఉండనున్నది. కాలుష్యం సమస్య ఉండదు. ట్రాఫిక్ లేకపోవడంతో ప్రయాణ సమయం 60 నిమిషాల నుంచి 3-4 నిమిషాలకు తగ్గనున్నది. చెమట, ఉక్కబోత, ఇసుక తుఫానుల సమస్య ఉండదు. లూప్‌లో 11 స్టేషన్లు అందుబాటులో ఉండటంతో నచ్చిన స్టేషన్‌లో ప్రయాణికులు దిగొచ్చు. తద్వారా గమ్యస్థానాలకు చేరుకోవచ్చు.

## అభివృద్ధి కావాలా? ఆటవిక పాలనా?

బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఖగడియా జిల్లాలో అధికార, ప్రతిపక్ష నేతలు నేడు పోటాపోటీ ప్రచార సభలు నిర్వహించారు. రాష్ట్రంలో ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ'ను వ్యతిరేకించిందంటూ 'ఇండియా' కూటమిపై కేంద్రమంత్రి అమిత్ షా విరుచుకుపడ్డారు. ప్రతి ఒక్క చొరబాటుదారుడిని గుర్తించి, వారి స్వదేశానికి తరలిస్తామన్నారు. బిహార్‌లో జంగల్‌రాజ్ (ఆటవిక పాలన) తిరిగి వస్తుందా? లేదా రాష్ట్రం అభివృద్ధి మార్గంలో కొనసాగుతుందా? అనేది ఈ ఎన్నికలు నిర్ణయిస్తాయన్నారు.

**పార్టీలకు వలస కార్మికుల గుబులు**

"చొరబాటుదారులను కాపాడేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్ని యాత్రలైనా నిర్వహించనివ్వండి. ఏం చేసినా.. వారిని ఆయన రక్షించలేరు. ప్రతి ఒక్క చొరబాటుదారుడిని గుర్తిస్తాం. ఓటరు జాబితా నుంచి పేరును తొలగిస్తాం. వారి స్వదేశానికి పంపిస్తాం" అని అమిత్ షా స్పష్టం చేశారు. ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ కేవలం తన కుటుంబ ప్రయోజనాలపైనే దృష్టి సారించారని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం నీతీశ్‌కుమార్ మాత్రం రాష్ట్ర సమగ్రాభివృద్ధిని కాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఆర్జేడీ పాలనలో హత్యలు, దోపిడీలు తదితర అనేక నేరాలు యథేచ్ఛగా జరిగాయని, కానీ.. ఎన్డీయే హయాంలో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందని చెప్పారు. జంగల్‌రాజ్ తిరిగి రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకోవడం లేదన్నారు. కేవలం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకే ఎన్నికల్లో పోటీ చేయడం లేదని, బిహార్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ తెలిపారు. ప్రతిపక్ష కూటమి అధికారంలోకి వస్తే.. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించేందుకు 20 రోజుల్లోపు చట్టం తీసుకొస్తామన్నారు. 20 నెలల్లో నియామకాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఖగడియాలోని గోగ్రీలో నిర్వహించిన ప్రచార సభలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. బిహార్‌ను నంబర్ వన్‌గా మార్చేందుకు.. పెట్టుబడులు తీసుకురావడం, విద్యను ప్రోత్సహించడం, వైద్య సౌకర్యాలను మెరుగుపర్చడం అవసరమని పేర్కొన్నారు.

## ఆ పదం పాక్‌కు ఎప్పటికీ వింతే

ప్రజాస్వామ్యం అనే పదం పాకిస్థాన్‌కు ఎప్పటికీ వింతేనని భారత్ దుయ్యబట్టింది. ఆ దేశం చట్టవిరుద్ధంగా ఆక్రమించిన ప్రాంతాల్లో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనలపై ఆందోళన వ్యక్తంచేసింది. వీటిని వెంటనే ఆపాలని డిమాండ్ చేసింది.

ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ మాట్లాడారు. ఈ సందర్భంగా పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఆ దేశ సైన్యం ఆక్రమణ, అణచివేత, వనరులను చట్టవిరుద్ధంగా వినియోగించడం వంటి వాటిపై అక్కడి ప్రజలు తిరుగుబాటు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఆ ప్రాంతంలో జరుగుతున్న తీవ్రమైన మానవహక్కుల ఉల్లంఘనలను అంతం చేయాలని డిమాండ్ చేశారు. జమ్మూకశ్మీర్ భారత్‌లో విడదీయరాని భాగంగా ఉందని, ఎప్పటికీ ఉంటుందని ఆయన ఉద్ఘాటించారు. ఆ ప్రాంత ప్రజలు భారత ప్రజాస్వామ్యానికి అనుగుణంగా వారి ప్రాథమిక హక్కులను వినియోగించుకుంటున్నారని తెలిపారు. ఇది పాక్‌కు ఎప్పటికీ మింగుడుపడని విషయమని ఎద్దేవా చేశారు. ఇక, భారత్ వసుదైవ కుటుంబకం అని అన్నారు. ప్రపంచం మొత్తాన్ని ఒకే కుటుంబంగా చూడటం, అందరికీ న్యాయం, గౌరవం కోసం తన గొంతుకను వినిపిస్తోందన్నారు. ఈ సందర్భంగా రెండో ప్రపంచయుద్ధం తర్వాత అంతర్జాతీయ శాంతి, భద్రతకు ఆశాకిరణంగా యూఎన్ స్థాపించిన విషయాన్ని గుర్తుచేశారు. వలస రాజ్యాల నిర్మూలనకు సంస్థ ఎంతో కృషి చేసిందన్నారు.

## 'మహిళ వేషంలో బిన్ లాడెన్'

## మాజీ సీఐఏ అధికారి వెల్లడి

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ ఉ?గ్రవాది ఒసామా బిన్ లాడెన్‌కు సంబంధించిన ఒక వార్త ఇప్పుడు సంచలంగా మారింది. 2001, సెప్టెంబర్ 11 ఉగ్ర దాడులతో అమెరికాకు మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదిగా మారిన అల్ ఖైదా వ్యవస్థాపకుడు ఒసామా బిన్ లాడెన్.. మహిళ వేషంలో టోరా బోరా కొండల నుండి తప్పించుకున్నాడని కేంద్ర నిఘా సంస్థ(సీఐఏ) మాజీ అధికారి జాన్ కిరియాకౌ తాజాగా వెల్లడించారు. 2001లో టోరా బోరా కొండలలో అమెరికా దళాలు ఒసామా బిన్ లాడెన్‌ను పట్టుకునేందుకు ప్రయత్నించినప్పుడు, అతడు మహిళా వేషం ధరించి అక్కడి నుంచి తప్పించుకున్నాడని తెలిపారు. జాన్ కిరియాకౌ ఏఎన్ఐకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అమెరికా సైన్యంలో రహస్యంగా చొరబడిన అల్ ఖైదా కార్యకర్త సహాయంతో ఉగ్రవాది ఒసామా బిన్ లాడెన్.. మహిళ వేషం వేసుకుని, టోరా బోరా నుంచి తప్పించుకున్నాడని తెలిపారు. సీఐఏలో 15 ఏళు పనిచేసి, పాకిస్తాన్‌లో ఉగ్రవాద నిరోధక కార్యకలాపాల కు నాయకత్వం వహించిన కిరియాకౌ, అమెరికాలో సైనిక శ్రేణుల్లో అల్ ఖైదా కార్యకర్తల చొరబాట్లను తెలియజేశారు. 9/11 దాడుల అనంతరం అమెరికా సంయమనంగా వ్యవహరించింది, ఆఫ్ఘనిస్తాన్‌లో బాంబు దాడులను చేపట్టేందుకు నెల్లాళ్లు వేచివుందన్నారు. ఈ తరుణంలోనే అల్ ఖైదా చొరబాటుదారునిగా తేలిన అనువాదకుడు ఉగ్రవాది బిన్ లాడెన్ తప్పించుకునేందుకు అవకాశం కల్పించాడని తెలిపారు. లాడెన్ తప్పించుకున్న ఘటన దరిమిలా యూఎస్ ఉగ్రవాద నిరోధక దృష్టి పాకిస్తాన్ వైపు మళ్లిందని జాన్ కిరియాకౌ తెలిపారు. ఈ నేపథ్యంలో అప్పటి పాకిస్తాన్ అధ్యక్షుడు పర్వేజ్ ముషారఫ్‌తో చర్చలు జరిగాయని, అతను అమెరికా నుంచి ఆర్థిక, సైనిక సహాయానికి బదులుగా దేశంలోకి యూఎస్ కార్యకలాపాలను అనుమతించాడని పేర్కొన్నారు. అదే సమయంలో సీఐఏ పాకిస్తాన్ గ్రూప్ లష్కరే తోయిబా, అల్-ఖైదా మధ్య గల సంబంధాలను గుర్తించిందన్నాను. ఇది అమెరికా నిఘా వ్యవహారాల్లో మైలురాయిగా నిలిచిందన్నారు. భారత్-పాక్‌ల గురించి మాట్లాడిన జాన్ కిరియాకౌ 2002లో భారతదేశం- పాకిస్తాన్ మధ్య యుద్ధం వస్తుందని అమెరికా నిఘా సంస్థలు భయపడ్డాయని, పార్లమెంట్ దాడి, ఆపరేషన్ పరాక్రమ్ సమయంలో పెరిగిన ఉద్రిక్తతలే దీనికి కారణమన్నారు. నాడు అమెరికా ఈ ముప్పును తీవ్రంగా పరిగణించిందని, అందుకే ఇస్లామాబాద్ నుండి అమెరికన్ కుటుంబాలను ఖాళీ చేయించామని అన్నారు. ఆ సమయంలో వాషింగ్టన్ దృష్టి అల్ ఖైదా, ఆఫ్ఘనిస్తాన్‌పైననే ఉందని, అందుకే భారతదేశ ఆందోళనలకు పెద్దగా ప్రాధాన్యత ఇవ్వలేదని ఆయన వివరించారు. 2008 ముంబై దాడుల గురించి కిరియాకౌ మాట్లాడుతూ ఈ దాడుల వెనుక పాకిస్తాన్ మద్దతు కలిగిన కశ్మీరీ ఉగ్రవాద గ్రూపుల హస్తం ఉందని అమెరికా నిఘా సంస్థలు భావించాయ న్నారు. పాకిస్తాన్.. భారతదేశంలో ఉగ్రవాదాన్ని వ్యాపింపజేస్తోందని ఆయన అన్నారు. పార్లమెంట్, ముంబై దాడుల తర్వాత భారత్ సంయమనం పాటించిందని, అయితే ఇప్పుడు భారత్ వ్యూహాత్మక సహనాన్ని కలిగి ఉండలేని స్థితిలో ఉందని ఆయన అన్నారు. ఎప్పుడు యుద్ధం వచ్చినా, భారత్ చేతిలో పాకిస్తాన్ ఓడిపోతుందని ఆయన కిరియాకౌ హెచ్చరించారు. నిరంతరం భారతీయులను రెచ్చగొట్టడంలో అర్థం లేదని ఆయన వ్యాఖ్యానించారు.

# గో రక్షక్ ప్రశాంత్ దాడిపై నిరసనలు.

ఎంఐఎం కార్యకర్తలపై దాడి చేస్తాం పెబ్బేరు హిందూ టైగర్స్

**పెబ్బేరు అక్టోబర్ 25 ప్రభాత సూర్య** గో రక్షక ప్రశాంతపై జరిగిన దాడిని ఖండిస్తూ వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో హిందూ జాగృతం సభ్యులు'అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో హిందూ కార్యకర్తలు మాట్లాడుతూ గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించే వరకు గోమాతకు రక్షణ లేకుండా ఉంటుందని. వెంటనే "గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని, గోరక్షకు ప్రశాంతపై దాడి చేసిన ఎంఐఎం పార్టీ కార్యకర్తను నిజాంబాద్ లో జరిగిన రియాజ్ ఎన్కౌంటర్ లాగే. ఎంఐఎం కార్యకర్తపై కూడా ఎన్



కౌంటర్ చేయాలని పెబ్బేరు హిందు కార్యకర్తలు తెలియజేశారు. అలా చేయకుండా ప్రభుత్వం ఎంఐఎం గుండాలకు సపోర్టుగా ఉంటే ఎంఐఎం గుండాలపై దాడులు



చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు హిందూ జాగృతం సభ్యులు, అయ్యప్ప సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి

**ఆదర్శభావాలు కలిగిన వ్యక్తి నవీన్ యాదవ్.. అలాంటి వ్యక్తిని ఎన్నుకుంటే జూబ్లీహిల్స్ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుంది.**


**ప్రజలకు మంచి పనులు చేసి ఓట్లు అడుగుతున్నాం..**

**జూబ్లీహిల్స్ అసెంబ్లీ 94వ డివిజన్ ఉప ఎన్నికల ప్రచారంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**జూబ్లీహిల్స్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు శనివారం జూబ్లీహిల్స్ అసెంబ్లీ పరిధి 94వ డివిజన్ లోని సీతానగర్, వినోభానగర్, ఐక్యమత్యనగర్, ద్వారకానగర్ మరియు మారుతినగర్ లలో కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఎన్నిక ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆదర్శభావాలు కలిగిన వ్యక్తి నవీన్ యాదవ్ అని, అలాంటి వ్యక్తిని ఎన్నుకుంటే జూబ్లీహిల్స్ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజలకు మంచి పనులు చేసి ఓట్లు అడుగుతున్నామని ఎమ్మెల్యే చెప్పారు. ప్రజలను మరోసారి మోసం చేసేందుకు బీఆర్ఎస్ ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు లాంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.

## పెబ్బేరులో 73 మంది అయ్యప్ప స్వామి మాల ధారణ





**పెబ్బేరు సూర్య న్యూస్** శబరిమల అయ్యప్పస్వామి అనుగ్రహం కోసం ప్రతి ఏటా కార్తీక్ మాస పర్వదినం పురస్కరించుకొని శనివారం 73 మంది అయ్యప్ప స్వామి మాలాధారణ వేశారు దీక్ష స్వీకరించిన స్వాములు మొత్తం 213 మంది స్వాములు. అయ్యప్ప దీక్ష తీసుకున్నారు.ఆలయ కమిటీ సభ్యులు వసతులు సమకూర్చారు పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో మాలధారణ స్వాములకు కార్తీక మాసం నుంచి మకర జ్యోతి జనవరి 14 వతేది వరకు నిత్య అన్నదానం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఆలయ కమిటీ సభ్యుల సౌజన్యంతో శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం అయ్యప్ప స్వాములకు వైనమోని మహేష్ స్వామి. సరిత. దంపతులు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారుని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గురుస్వాములు, శ్రీనివాసులుస్వామి. ఈశ్వర్ స్వామి. శ్రీనివాస్ గౌడ్ స్వామి. శ్రీరాముడు స్వామి. హనుమంత్ రెడ్డి స్వామి. వీర బొజ్జ స్వామి. మధు స్వామి. కె.పరశురాముడు స్వామి. వెంకటరాములు స్వామి. ఎల్లారెడ్డి స్వామి. తిరుపతి స్వామి తదితర అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# మూసారాంబాగ్ వంతెన కూల్చివేత పనులు షురూ

**హైదరాబాద్ :** సుమారు 40 ఏళ్లుగా హైదరాబాద్ నగర ప్రజలకు సేవలు అందించిన పాత మూసారాంబాగ్ వంతెన కూల్చివేత పనులు ప్రారంభమయ్యాయి. మూసీ నదికి వచ్చిన భారీ వరదల కారణంగా ఈ వంతెన ప్రమాదకరంగా మారినట్లు జీహెచ్ఎంసీ అధికారులు నిర్ణయించారు. అంబర్‌పేట , దిల్‌సుఖ్‌నగర్‌లను కలిపే ఈ వారధి ఇక కనిపించదనే భావోద్వేగం స్థానికుల్లో వ్యక్తమైంది. పాత వంతెన స్థానంలో నూతన హై లెవల్ వంతెన నిర్మాణం వచ్చే ఏడాది మార్చిలోపు పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.ఏళ్ళ తరబడి తమ నిత్య జీవితంలో భాగమైన ఒక నిర్మాణం కళ్లెదుటే కూలిపోవడం స్థానిక ప్రజలకు తీవ్ర భావోద్వేగాన్ని కలిగిస్తుంది. హైదరాబాద్ నగరంలో దాదాపు నాలుగు దశాబ్దాల(40 ఏళ్లు) పాటు రెండు ప్రాంతాల మధ్య వారధిగా ఉన్న పాత మూసారాంబాగ్ వంతెన విషయంలో ఇదే జరిగింది. అది కేవలం వంతెన మాత్రమే కాదు.. అనేక జ్ఞాపకాలకు, అనేక ప్రయాణాలకు సాక్షిగా నిలిచిన చరిత్ర. ఇక ఆ పాత వంతెన కనపించదనే ఆలోచన స్థానికులను కలవరపరిచింది. అంతే కాకుండా.. కొంత మంది బ్రిడ్జి కూల్చివేత పనులను ఆపాలని.. కొత్త బ్రిడ్జి నిర్మాణం పూర్త యిన తర్వాతనే కూల్చివేయాలంటూ ప్రభుత్వాన్ని కోరుతు న్నారు. హైదరాబాద్ మహానగరానికి ఎన్నో సంవత్సరాలుగా సేవలు అందించిన పాత మూసారాంబాగ్ వంతెనను ప్రమా దకరంగా మారిన నేపథ్యంలో కూల్చివేసేందుకు అధికారులు నిర్ణయించారు. అంబర్‌పేట, దిల్‌సుఖ్‌నగర్ ప్రాంతాలను కలుపుతూ మూసీ నదిపై నిర్మించిన ఈ వంతెన కూల్చివేత పనులు బుధవారం ఉదయం ప్రారంభమయ్యాయి.గతంలో నగరంలో భారీ వర్షాలు కురిసిన ప్రతిసారీ మూసీ నది ఉప్పొంగి, ఈ పాత వంతెన మునిగిపోయేది. ప్రయాణాలకు



తీవ్ర అంతరాయం ఏర్పడేది. ఇటీవల వచ్చిన భారీ వరదల కారణంగా వంతెన కోతకు గురైంది. సుమారు 40 ఏళ్లుగా నగర ప్రజలకు సేవలు అందించిన ఈ వంతెన, నిరంతర వరదల వల్ల తీవ్రంగా దెబ్బతిన్నట్లు నిపుణులు పరిశీలించిన తర్వాత ప్రభుత్వానికి నివేదించారు. వాహనాల రాకపోకలకు వంతెన సురక్షితం కాదని జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ అధికారులు తేల్చడంతో.. కూల్చివేత అనివార్యమైంది.పాత వంతెన కూల్చివేతతో.. ఆ స్థానంలో నిర్మిస్తున్న కొత్త హై లెవెల్ వంతెన పనులను వేగవంతం చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. వచ్చే ఏడాది మార్చి లేదా జూన్ నాటికి కొత్త వంతెన నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఆదేశాలు జారీ చేశారు. కొత్త వంతెన వరదలు వచ్చినప్పటికీ వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ఉపయోగపడుతుంది. ఈ నిర్మాణ పనులు పూర్తయ్యేంత వరకు వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేసి .. అంబర్‌పేట నుంచి దిల్‌సుఖ్‌నగర్ వైపు వెళ్లే వాహనదారులు ప్రత్యామ్నాయంగా గోల్నాక వంతెనపై నుంచి ప్రయాణించాలని అధికారులు సూచించారు.

# అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

**కరీంనగర్ :** కరీంనగర్ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని శనివారంనాడు కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ ఆధ్వర్యంలో నగరంలో 20 కిలోమీటర్ల సైకిల్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సైకిల్ ర్యాలీలో కరీంనగర్ రన్నర్స్ మరియు సైక్లిస్ట్ అసోసియేషన్ సభ్యులు, వివిధ పాఠశాలల విద్యార్థులు, డాక్టర్లు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ర్యాలీ మార్గం వివరాలు:శనివారం పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ బస్ స్టేషన్, ప్రతిమ మల్టీప్లెక్స్, గీతాభవన్ చౌరస్తా, మంకమ్మతోటలోని పొన్నం కాంప్లెక్స్, శివ థియేటర్ సర్కిల్, కెమిస్ట్ భవన్ మీదుగా సాగింది. అనంతరం ఎలక్ట్రిసిటీ కార్యాలయం వద్ద యూ టర్న్ తీసుకుని, కోర్ట్ చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, గాంధీ చౌరస్తా, నాఖా చౌరస్తా, బోట్ చౌరస్తా, కమాన్ చౌరస్తా, తిరిగి బస్టాండ్ సర్కిల్, ప్రతిమ మల్టీప్లెక్స్ మీదుగా ప్రయాణించి పోలీస్ పరేడ్ గ్రౌండ్ వద్ద ముగిసిందని సీపీ తెలిపారు. కార్యక్రమ అనంతరం సీపీ ర్యాలీలో పాల్గొన్న సభ్యులకు అమరవీరుల దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. అలాగే ర్యాలీలో పాల్గొన్న సభ్యులందరికీ సీపీ చేతుల మీదుగా మెడల్స్ అందించారు. అక్టోబర్ 31 వరకు వారోత్సవాలు:పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో ప్రజలను భాగస్వామ్యం చేసే ఉద్దేశ్యంతో అక్టోబర్ 31వ తేదీ వరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయడానికి ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకటరమణ, భీంరావు, ఏసిపిలు వెంకటస్వామి, విజయకుమార్, యాదగిరిస్వామి, మాధవి, కమిషనరేట్ చెందిన ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు. వీరితో పాటు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి, కరీంనగర్ కమిషనరేట్ రన్నర్స్ మరియు సైక్లిస్ట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మహేష్ పాసుల, డాక్టర్ అజయ్ ఖండాల, డాక్టర్ కిరణ్ లతో పాటు పాఠశాల విద్యార్థులు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలను చెల్లించాలి

– రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నల్గొండ



**నల్గొండ అక్టోబర్25 ప్రభాత సూర్య** నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరి ప్రెస్ క్లబ్లో శనివారం రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నల్గొండ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్ష, కొంపెల్లి బిక్షపతి, వెంకటరెడ్డి, కన్వీనర్ గణేష్ మరియు కార్యవర్గ సభ్యులు మాట్లాడారు. ఉద్యోగ విరమణ చేసి ఇప్పటికి 18 నెలలు కాలం గడిచిన రావాల్సిన బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయట్లేదు. కనీసం దాచుకున్న డబ్బులు జిపిఎఫ్ రూపంలో ఇవ్వకుండా ఆలస్యం చేస్తుందని, రిటైర్డ్ అయిన ఉద్యోగులు విశ్రాంతి తీసుకోకుండా మానసికంగా, ఆర్థికంగా, ఎన్నో ఇబ్బందులు రాష్ట్ర ప్రభుత్వం పెడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రిటైర్డ్ అయిన ఉద్యోగులు బకాయిలను చెల్లించాలని లేనియెడల సీఎం ఇంటి ముట్టడిని చేస్తామని. మమ్ములను మానసికంగా ఇబ్బంది పెట్టడం రాష్ట్ర ప్రభుత్వానికి మంచిది కాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధనంజయ, ముజా దియా అలీఖాన్, జగన్, రపత్, రిటైర్డ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో శేరిలింగంపల్లి బిజెపి నేతలు..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలందరూ చైతన్యవంతంగా ఆలోచించి బీజేపీ కమలం పువ్వు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలనీ కోరుతూ మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి నా యకులు కోరారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రోజు షేక్ పేట్ డివిజన్ ఓయూ కాలనీ లో నిర్వహించిన ఇంటి ఇంటి ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ,బిఆర్ఎస్ ప్రజలకు చేసిందేమీ లేదని, మాయమాటలతో మభ్యపెట్టి మోసం చేసి గెలవాలని చూస్తున్నాయని అన్నారు. ప్రజలందరూ చైతన్యవంతంగా ఆలోచించి కమలం పువ్వు గుర్తు కు ఓటు వేసి బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు, ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మియాపూర్ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, మాణిక్ రావు, గుండె గణేష్ ముదిరాజ్, జె. శ్రీను బూత్, అధ్యక్షుడు, వినాయక రాజ్, పార్నంది నాగులు, జె రాము, లలిత, సుమలత, విజేందర్ సింగ్, ప్రభాకర్ మొదలగువారు పాల్గొన్నారు.

## ఎంటిఎఆర్ పరిశ్రమలో మాజీమంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ గెలుపు..

పరిశ్రమ ఆవరణలో విజయోత్సవ సంబరాలు..




**బాలానగర్, అక్టోబర్ 25 (ప్రభాత సూర్య) :**బాలానగర్ పారిశ్రామికవాడలో గల ఎంటి ఏఆర్ టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీ లో జరిగిన గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో మాజీమంత్రి,బి ఆర్ టి యు యూనియన్ అధ్యక్షులు డాక్టర్.వి. శ్రీనివాస్ గౌడ్ విజయం సాధించారు. పరిశ్రమలో మొత్తం 463 ఓటర్లు ఉండగా భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ బి ఆర్ టి యు అధ్యక్ష బరిలో డాక్టర్.వి.శ్రీనివాస్ గౌడ్ కు 193 ఓట్లు రాగా సమీప ప్రత్యర్థి బి ఎం ఎస్ అభ్యర్థి మెదక్ ఎంపీ. ఎం.రఘునందన్ రావు కు 187 ఓటు రాగా సిఐటియు అభ్యర్థి చుక్కా రాములకు 83 ఓట్లు వచ్చాయని దీంతో బి ఆర్ టి యు అధ్యక్ష అభ్యర్థి మాజీ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ సమీప ప్రత్యర్థి బి ఎం ఎస్ అభ్యర్థి ఎం.రఘునందన్ రావు పై 6 ఓట్ల మెజారిటీతో గెలుపొందారని ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా పరిశ్రమ ప్రధాన కార్యదర్శి మాయ రాజయ్య సారధ్యంలో కార్మికులతో కలిసి స్వీట్లు తినిపించుకుంటూ పరిశ్రమ ఆవరణలో బాణసంచా కాలుస్తూ విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు..ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాయ రాజయ్య మాట్లాడుతూ ఇది ముమ్మాటికి కార్మికుల విజయమెనని తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం గతంలో బిఆర్టియు పనిచేసిందని ఇప్పుడు కూడా అదే నమ్మకంతో యూనియన్ అధ్యక్షులు శ్రీనన్న సారధ్యంలో కార్మికుల అభ్యున్నతికి,వారి హక్కుల సాధనకు కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.తమ ప్యానల్ ను ఎంతో నమ్మకంతో గెలిపించిన కార్మికులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. సంఘ సేవకులు,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి సోదర సమానులైన ప్రధాన కార్యదర్శి మాయ రాజయ్య ను ఇతర నాయకులతో కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు..ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్ యాదవ్, అక్కిరెడ్డి, మాయ బాలనర్సయ్య, కిరణ్, రాజేష్, సుధాకర్, కిశోర్, ఇతర కార్మిక నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫ్రీ మెగా మెడికల్ క్యాంపు...

శ్రీరంగాపురం కాలనీ, మియాపూర్ మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ , బిగ్ టీవీ సహకారం తో..

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మరియు చైర్మన్ ,మియాపూర్ 108 డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరంగాపురం గణేష్ మండపం వద్ద శ్రీ రంగాపురం కాలనీ నందు మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా మెడికల్ క్యాంపును నిర్వహించారు.ఈ మెడికల్ క్యాంపుకు ముఖ్య అతిథులుగా వి. జగదీశ్వర్ గౌడ్ శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ ఇంచార్జ్, టిపి సి సి జనరల్ సెక్రటరీ, జి హెచ్ ఎం సి స్టాండింగ్ కమిటీ సభ్యులు, ఉప్పలపాటి శ్రీకాంత్ మియాపూర్ 108 డివిజన్ కార్పొరేటర్, మువ్వ సత్యనారాయణ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే,పూవ్వాడ నయన్ రాజ్ మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, శ్రీమతి శ్రీవిద్య మమత అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ సీఈఓ యలమంచి ఉదయ్ కిరణ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గా మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ గా సేవలందిస్తూ సామాజిక సేవ పట్ల నిబద్ధతతో, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే సంకల్పంతో పనిచేస్తు ప్రజల మన్ననలు అందుకుంటున్న మియాపూర్ కి చెందిన యువ నాయకుడు యలమంచి ఉదయ్ కిరణ్ , ఇటీవల రెండు ప్రతిష్టాత్మక జాతీయ గౌరవాలను అందుకుని తెలంగాణకు, మియాపూర్‌కు గర్వకారణంగా నిలిచారు. సేవా ప్రస్థానంలో కీలక కార్యక్రమాలు: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పుస్తకాలు, జ్యామితీ బాక్సులు పంపిణీ.. చలివేంద్రాలు మియాపూర్ డివిజన్‌లో వేసవిలో ఉచిత తాగునీరు, వృద్ధాశ్రమాల్లో పండ్ల పంపిణీ పోషకాహార పరిరక్షణ మెగా మెడికల్ క్యాంపులు ఉచిత వైద్య పరీక్షలు, మందుల పంపిణీ, అనాథ ఆశ్రమాల్లో ఆహార పంపిణీ ఆరోగ్యకరమైన భోజనాలు, వికలాంగుల కోసం ప్రత్యేక అవసరాలు అవసరమైన సామగ్రి పంపిణీ, ఆహారంతో పాటు పుస్తకాలు వికలాంగుల కోసం జీవనోపాధి, విద్యా మద్దతు,యువత కోసం క్రీడా ప్రోత్సాహం అవార్డులు, క్రీడా కిట్లు పంపిణీ,వాలీబాల్, కేరమ్ బోర్డులు పంపిణీ వినోదం కోసం ఆట పరికరాలు, ఉచిత మందుల పంపిణీ అవసరమైన వారికి ఆరోగ్య సహాయం, బెడ్ షిట్ ల పంపిణీ హైజీన్, సౌకర్యం కోసం, దృష్టి పరీక్షల శిబిరాలు ఉచిత కంటి పరీక్షలు, కన్సల్టేషన్,పేద విద్యార్థులకు ఫీజు సహాయం విద్యను కొనసాగించేందుకు మద్దతు, కాలెండర్ విడుదల పంపిణీ సంఘీకతకు మార్గదర్శకంగా మహిళా దినోత్సవ వేడుకలు ప్రేరణాత్మక మహిళలకు గౌరవం, గ్రేస్ అనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం ప్రేమను ఆహార రూపంలో పంచడం,జి హెచ్ ఎం సి కార్మికులకు ఫుడ్ డ్రైవ్ ఫ్రంట్‌లైన్ వర్కర్లకు కృతజ్ఞత,సమ్మర్ కూలింగ్ స్టేషన్లు ప్రతీ వేసవిలో విశ్రాంతి కేంద్రాలు, అనుబంధ గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు వెనుకబడిన ప్రాంతాలకు వైద్య సేవలు యలమంచి ఉదయ్ కిరణ్ ఛారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు ప్రజల హృదయాలను తాకుతూ, మియాపూర్ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల మద్దతును పొందుతున్నాయి. అటు రాజకీయ రంగంలో కూడా అందరూ మన్ననలు పొందుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. గొప్ప పరిణామం అని,ఇంతటి గొప్ప కార్యక్రమం చేపట్టడం చాలా ఆనందంగా ఉందని నిర్వాహకులను అభినందించారు. యలమంచి ఉదయ్ కిరణ్ తన టీం సభ్యులు వారి సేవలను ఇంకా విస్తృత పరిచి మంచి పేరు తెచ్చుకోవాలి అని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంతో మంది వ్యాధిని గుర్తించలేక వైద్యానికి దూరమవుతూ అనేక రోగాల బారిన పడుతున్నారని,రోగికి వచ్చిన వ్యాధిని గుర్తించలేక హాస్పిటల్‌కి వెళ్లే స్థోమత లేక దుర్భరమైన జీవితం గడుపుతూ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని అలాంటి వారి కోసం యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ముందుకు వచ్చి ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా గొప్ప విషయం అని,నిర్వాహకులను,వైద్యులను అభినందించారు..అనంతరం యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ లో వివిధ రకములైన సేవా కార్యక్రమాలకి నాకు సహకరించి ప్రోత్సహిస్తున్న ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారికి మా టీం తరుపున వారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు అని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే “ఈ మెగా మెడికల్ క్యాంప్ ద్వారా అనేక మంది కి అవసరమైన వైద్య సహాయం అందించడంలో మా ప్రయత్నం విజయం సాధించింది. మియాపూర్ డివిజన్‌లోని ప్రజల సంక్షేమం కోసం సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తాము” అని తెలిపారు. అలాగే, మమతా అకాడమీ ఆఫ్ మెడికల్ హాస్పిటల్, యాజమాన్యానికి ఉచిత రవాణా మరియు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, ప్రజల ఆరోగ్యమేలుకు, మెరుగైన ఆరోగ్య పరిష్కారాలను అందించేందుకు చేసిన గొప్ప ప్రోత్సాహక చర్యలకు



సహకారం అందిస్తున్న బిగ్ టీవీ మేనేజ్మెంట్ కూడా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. సందర్భంగా శ్రీ రంగాపురం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు.సుమారుగా 600 లమంది కి పైగా వివిధ ఆరోగ్య పరీక్షలు ఈ క్యాంపులో చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో కేశవ్ రావు (అధ్యక్షులు), బి ప్రసాద్ (ఉపాధ్యక్షులు), కెకె మూర్తి రాజు (జనరల్ సెక్రటరీ), రమేష్ పి (జాయింట్ సెక్రటరీ), శ్రీరాములు (కోశాధికారి), గోపాల్ , ఎం.ఎస్.ఎన్. రాజు , షాబుద్దీన్ గారు, రాచమల్ల ఓంప్రకాష్ గౌడ్ , పట్వారీ శశిధర్, మర్రపు గంగాధర్, ఆలపాటి శివాజీ, కావూరి ప్రసాద్, రావిపాటి వెంకటేశ్వర్లు, కనిగంటి ప్రభాకర్, పట్టాభి నల్లూరి, మన్నేపల్లి సాంబశివరావు, రావిపాటి కోటేశ్వరరావు, రాచమల్ల భాస్కర్ గౌడ్, సిహెచ్ సాంబయ్య, రాజేశ్వరి వెంకటేశ్వర్లు, మిర్యాల ప్రీతం, సాయి కృష్ణ, సాధన, సత్య రెడ్డి, తాండ్ర రామచంద్ర గౌడ్, పద్మిని ప్రియదర్శిని, వెంకటేష్, గోకినపల్లి రమేష్, శివ ముదిరాజ్ ప్రవీణ్, నాగ సాయి, నరేష్, వినోద్, వంశీ చౌదరి, వాసు కామినేని, సాయి నిఖిల్, రత్న చారి, నాగ సాయి బొబ్బ, మధు, శరత్, రాధా కృష్ణ, శివ ప్రసాద్, సర్దార్, నరేష్, కర్రి నాని, తులసి, నరేష్, దినేష్ గౌడ్, కార్తీక్, కేవీ రావు, బాషా, రవి, వెంకటేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్, ఇరాన్ జగన్ రామస్వామి, కిరణ్, బండి రామకృష్ణ, సురేష్, మహమ్మద్ సర్దార్, నరేష్, సంజయ్, ధన్రాజ్, రఘు, వలభనేని సత్యనారాయణ, వలభనేని నరసింహా రావు, ప్రకాష్, సత్య రెడ్డి, శేషగిరి రావు మరియు అనేకమంది ప్రముఖులు ఘనంగా పాల్గొన్నారు.ఈ ట్రస్ట్ యొక్క నిరంతర కృషి మియాపూర్, తెలంగాణ వ్యాప్తంగా శాశ్వత ప్రభావాన్ని సృష్టిస్తూ, సామాజిక సేవ , సామాజిక శ్రేయస్సుకు స్ఫూర్తినిస్తోంది.

## ఎస్సీతోనే రజకుల అభివృద్ధి

? ఎజ్జ రాజయ్య

?? సీఎం ఇందిరమ్మ కలలను సాకారం చేయాలన్న కాసర్ల సురేష్



**గోదావరిఖని, అక్టోబర్ 25( ప్రభాత సూర్య):** రజక కులస్తులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ఎస్సీ జాబితాలో చేర్చితేనే సాధ్యపడుతుందన్న ఎజ్జ రాజయ్య. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని లో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షురాలు మడికొండ ఓదక్క,రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు కాసర్ల సురేష్ , ప్రధాన కార్యదర్శి మునిగంటి సంపత్ అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన జిల్లా నాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక , రాష్ట్ర కళామండలి అధ్యక్షులు ఎజ్జ రాజయ్య ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ 56/1984 ఆర్డినెన్సును దేశవ్యాప్తంగా అమలుచేసి అంటరానితనాన్ని ఎదుర్కొంటు , సమాజానికి సేవా చేస్తు అభివృద్ధికి నోచుకోక అవమానాలు భరిస్తున్న దోభీల కష్టాలను గుర్తించి వారిని ఎస్సీ జాబితాలో చేర్చాలని సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న ఆనాటి ప్రధానమంత్రి ఇందిరమ్మ కలలను సాకారం చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. జిల్లా అధ్యక్షురాలు మడికొండ ఓదక్క మాట్లాడుతూ 2016 డిసెంబర్ 26న అసెంబ్లీలో రజక కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలని మాట్లాడిన నేటి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఇందిరమ్మ కలలను సాకారం చేసే దిశగా అడుగులు వేయాలని కోరారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేలు, పార్లమెంట్లో ఎంపీలు ఎస్సీ అంశంపై మాట్లాడటం జరిగింది కాని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని వాపోయారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

మాజీ ఎంపీపీ



**వలిగొండ, అక్టోబర్ 25( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆరూరు గ్రామంలో కళ్లెం యాదమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది, వారి కుటుంబాన్ని పరామర్శించిన వలిగొండ మాజీ ఎంపీపీ చిట్టె డి జనార్దన్ రెడ్డి 5000 రూపాయలు,అరూరు,గౌడ అధ్యక్షులు కళ్లెం బాలశంకర్, 10,000 వేలు రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహ రెడ్డి ఆరూరు .మాజీ సర్పంచి పోలేపాక చెమ్మయ్య, మాజీ ఎంపీటీసీ బైక్ కానీ ముత్యాలు, మత్స్యగిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్,సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి,,ఆరూరు,మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు నిమ్మల రవికుమార్,, భద్ర బోయిన రాజు ఎర్రగుట్ట, కొప్పుల దాసు, పాండాల కుమార్,సతీష్, తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు,

## పేదవాడికి అండగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వం





**వలిగొండ, అక్టోబర్ 25(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి, వలిగొండమండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, విలేకరులతో మాట్లాడుతూ అనుక్షణం పేదవాడి గురించి ఆలోచన చేసేది కాంగ్రెస్ ప్రభుత్వం గత పాలకులు 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఏ ఒక్క పని కూడా పేద వాడి గురించి ఆలోచన చేయలేదు ప్రతి నిమిషం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సహచర మంత్రులు ఎమ్మెల్యేలు పేదవాడికి ఎలా మేలు జరుగుతుందని ఆలోచన చేసుకుంటూ ముందుకు వెళుతుంది ఇంతవరకు చరిత్రలో పేదవాడి గురించి 200 యూనిట్ వరకు కరెంటు ఫ్రీ, ప్రతి తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి సన్న బియ్యం, పంపిణీ, 500 కే గ్యాస్ సిలిండర్, రైతులకు ఒకేదా పా రెండు లక్షల రుణమాఫీ, ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు 5 లక్షల ఆర్థిక సాయం చేస్తుంది ఇప్పుడు స్థానిక గత ఎలక్షన్లలో బీసీలకు 42% రిజర్వేషన్ గురించి అలుపెరుగని పోరాటం చేస్తుంది గత పాలకులు ఇంతవరకు బీసీల గురించి గానీ పేదవాడి గురించి గానీ ఆలోచన చేయలేదు, గత బిజెపి ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్న ఒక్కనాడు కూడా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ గురించి ఈనాడు ఆలోచన చేయలేదు ఇప్పటికైనా నిజం తెలుసుకొని కాంగ్రెస్ ప్రభుత్వ న్ని విమర్శించడం మానుకోవాలి,

## ఖమ్మం లో ఆకట్టుకుంటున్న ఒప్రెయా జ్యుయాలరీస్ ఎగ్జిబిషన్

ప్రపంచస్థాయి నైపుణ్యం అనుభవంతో ఖమ్మం యువకుడు మందాటి క్రాంతి కుమార్ స్థాపించిన ఒప్రెయా జ్యువలరీ




**ఖమ్మం(సూర్య ప్రతినిధి)** ఖమ్మం జిల్లాకు చెందిన మందాటి క్రాంతి కుమార్ ఓ సాధారణ కుటుంబం లో జన్మించి ఇంజనీరింగ్ విద్య అనంతరం ఎమ్మెస్ చేయటానికి అమెరికా వెళ్లి జ్యువలరీ రంగంలో అడుగుపెట్టి ప్రపంచస్థాయి నైపుణ్యం అనుభవంతో హైదరాబాద్ కేంద్రంగా ఒప్రెయా జ్యువలరీ స్థాపించారు. 9 స్టోర్స్ తో డైమండ్ బంగారు ఆభరణాలను 2500 పైగా కలెక్షన్స్ తో తెలుగు రాష్ట్రాలలో ఎగ్జిబిషన్లతో జ్యువలరీ వ్యాపారంగంలో దూసుకుపోతున్నారు. ఖమ్మం నగరం గ్రాండ్ గాయత్రి హొటల్లో ఖమ్మం ప్రజల కోసం అక్టోబర్ 25, 26, 27 తేదీలలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. మొదటి రోజు ఖమ్మం ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.

## శిల్పారామం లో ఆకట్టుకుంటున్న

గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ మరియు నృత్య ప్రదర్శనలు.....



**మాదాపూర్ ప్రభాత సూర్య :** శిల్పారామం మాదాపూర్ లో నిర్వహిస్తున్న గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ 2025 సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నవి. అద్దాల డ్రెస్ మెటీరియల్స్, అజ్రాక్ బ్లాక్ ప్రింట్ బెడ్‌షీట్స్, , బందీని చీరలు, పటోళ్ల చీరలు , తోలు సంచులు, కార్పెట్స్, మొదలైన వి ప్రత్యేక ఆకర్షణీయంగా ఉన్నాయి . శనివారం శ్రీ పెండ్యాల సిద్ధి కౌండిన్య రమాకాంత్ గాత్ర కచేరి అలరించింది. వయోలిన్ పై శ్రీ అరుణ్ మరియు మృదంగం పై శ్రీ వరుణ్ రవిచందర్ సహకరించారు. శ్రీమతి వైదేహి సుభష్ శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. పుష్పాంజలి, జతిస్వరం, రీతిగౌళ వర్ణం, పదం, స్వాతి తిరుణాల్ కీర్తనం, బృందావన సారంగీ తిల్లానా అంశాలను శ్రీకృతి, వైభవి, హాస్య, రిషిత, హాసవిత, మోక్షిత, లాస్య, మనస్విని, వంశిక, గాయత్రీ, లాస్య మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు.

## గట్టుప్పల్‌లో వీధి కుక్కల స్వైర విహారం భయాందోళనలో ప్రజలు



**నల్లగొండ జిల్లా గట్టుప్పల్ ప్రభాత సూర్య.** అక్టోబర్ 25.గట్టుపల్ మండల కేంద్రంలో ఇటీవల కాలంగా వీధి కుక్కల బీభత్సం పెరిగిపోతుంది. గ్రామంలోని ప్రధాన రహదారులు, పాఠశాల పరిసరాలు, బస్తీల్లో గుంపులుగా తిరుగుతున్న వీధి కుక్కలు గ్రామస్తుల్లో భయాందోళనకు గురి చేస్తున్నాయి. ప్రతీ ఉదయం, సాయంత్రం స్కూల్‌కు వెళ్లే చిన్నారులు, వాహనదారులు, పాదాచారులు ఈ కుక్కల దాడుల భయంతో ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో గుంపులుగా మొరుగుతూ, వాహనాలపై దాడి చేసే ఘటనలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు చెబుతున్నారు. గ్రామస్థులు మాట్లాడుతూ “వీధి కుక్కల సంఖ్య అధికమైపోతోంది. పిల్లలు బయటకు వెళ్లడానికి కూడా భయపడుతున్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకొని ఈ బెడదను నివారించాలని కోరుతున్నాం” అన్నారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా గట్టుప్పల్ గ్రామంలో వీధి కుక్కల పట్టుబాటుకు తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు సంబంధిత అధికారులు, పంచాయతీ విభాగాన్ని కోరుతున్నారు.

# హెూప్ ఫౌండేషన్ సేవలు భేష్..

ఎస్ బి ఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ విజయ లక్ష్మి..

**చందానగర్ ప్రభాత సూర్య :** హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సేవలు భేష్ అని, సమాజాన్ని తనవంతుగా కొంత సేవ చేయాలనే మానవత దృక్పథంతో అన్న దానంతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతున్నట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ జనరల్ మేనేజర్ విజయ లక్ష్మి అన్నారు. హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరవహిస్తున్న అన్న దాన కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన 155వ వారం అన్న ప్రసాద కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి హెూప్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ తో కలిసి ప్రజలకు వడ్డించారు. ఈ సందర్భంగా విజయ లక్ష్మి మాట్లాడుతూ... కుండపోతగా కురుస్తున్న భారీ వర్షాన్ని కూడా లెక్క చేయకుండా ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి భోజనాలు చేయడం చేయాలా అరుదుగా జరుగుతుంది అన్నారు. భారీ వర్షంతో తడుస్తూనే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా హెూప్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని వారికి ఏలోటు లేకుండా చేసుకోవటం గొప్ప విషయమని తెలిపారు.



అనేక సేవకార్యక్రమలు చేస్తున్న హెూప్ ఫౌండేషన్ చర్మన్ తో పాటు సభ్యులను విజయ లక్ష్మి అభినందించారు...ఈ కార్యక్రమంలో హెూప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి.



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 25:** హత్నూర మండలం లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మండలంలోని కాసాల, పన్యాల,గోవింద రాజుపల్లి, కొన్యాల, హత్నూర తదితర గ్రామాలలో శనివారం ఐ కే పి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐ కే పి కేంద్రాలలో, లేదా,పి ఏ సి ఎస్ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోగాని ధాన్యాన్ని విక్రయించాలని అన్నారు.అదేవిధంగా ధాన్యం తూకం వేసిన 24 గంటలలో రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగ రైతులకు అవసరమైన ధాన్యం అరబెట్టుకోవడానికి కావాల్సిన టాపర్లు,గోనె సంచులు, సుథిలి తదితర మౌలికమైన వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.సన్న వడ్లకు బోనస్ ఇస్తామని ప్రభుత్వం చెప్పినప్పటికీ గత ఏడాది కి సంబంధించిన బోనస్ డబ్బులు కూడా ఇప్పటివరకు పూర్తి స్థాయిలో ఎవరికి రాలేదన్నారు.కావున గత ఏడాదివి,ఇప్పటికీ కలిపి రైతుల అకౌంట్లో జమచేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హత్నూర తహసీల్దార్ పర్వీన్ షేక్,మాజీ లేబర్ బోర్డు చైర్మన్ దేవేందర్ రెడ్డి, హత్నూర పిఎసిఎస్ చైర్మెన్ దుర్గా రెడ్డి,మాజీ హత్నూర ఎంపీ పి వావిలాల నర్సింలు,బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు అంబటి అర్జున్, శేఖర్ గౌడ్ ,పండుగ రవికుమార్, చందా పూర్ గ్రామ మాజీ సర్పంచి కృష్ణ,అమ్రాది జగదీష్, దౌల్తాబాద్ పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు అజ్మత్ అలీ,ఐ కే పి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఆందోళనకరంగా ప్రపంచ ఆర్థికం

కోవిడ్ –19 దాపురించిన నాటి నుంచి నేటి వరకు దాదాపు అన్ని దేశాలు ఆర్థిక అస్థిరత్వంతో తల్లడిల్లుతున్నాయి. నేటికీ చాలా దేశాల్లో పూర్తి స్థాయిలో వ్యవసాయ పారిశ్రామిక సేవా రంగాలు పుంజుకోలేదు..ప్రజల్లో కొనుగోలు శక్తి క్షీణించింది.. ముఖ్యంగా మన దేశంలో పేద మధ్యతర గతి ప్రజలు కరోనా వైరస్ సృష్టించిన విలయతాండవం నుంచి నేటికీ తేరుకోలేదు..వలస వెళ్లిన వారు స్వస్థలాలకు చేరుకుని, తిరిగి వెళ్ళలేదు.. దీంతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోల్పోయారు...అల్ప ఉపాధితో కాలం గడుపు తున్నారు. దీనికి తోడు అధిక ధరలు, ద్రవ్యోల్బణం పెరుగుదలతో బ్రతుకులు బహు భారంగా మారాయి.. నిన్నటి వరకూ జీఎస్టీ భారం.. ఇదే సమయంలో విద్యా, వైద్య వైద్యం ప్రైవేటీకరణ కారణంగా, సంపాదించిన ఆదాయం కాస్త వీటిపై ఖర్చు చేయడం ద్వారా, దాదాపు డెబ్భై శాతం కుటుంబాలు అప్పులు ఊబిలో చిక్కుకుపోయాయి.. దేశంలో నేటికీ ఎనభై శాతం మంది ప్రభుత్వాలు ఇచ్చే పెన్షన్, ఉచిత బియ్యం పథకంపై జీవనం సాగిస్తున్నారు.. అయితే విచిత్రంగా దేశంలో మిలియనీర్లు, బిలియనీర్ల సంఖ్య పెరిగింది.. సంపద కేంద్రీకృతం అయింది. ముఖ్యంగా జీడీపీ పెరుగుతోంది.. దీంతో ప్రపంచంలోనే అతిపెద్ద నాలుగో ఆర్థిక వ్యవస్థగా భారత్ కొనసాగుతోంది.. వాస్తవానికి ఈ జీడీపీకి, దేశంలో ఎనభై శాతం ఉన్న పేద మధ్యతరగతి ప్రజల ఆదాయానికి, జీవన ప్రమాణాలకు, ఆర్థిక పరిస్థితులకు చాలా వ్యత్యాసం ఉంది. నేటికీ పేదరికం భారీ స్థాయిలో ఉంది. చాలా మంది వేతనాలు కనీసం మూడు పూటలా భోజనం చేయడానికి సరిపోవడం లేదనేది కఠోర వాస్తవం... ఇటీవల కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ 2.0తో పలు వస్తువులపై పన్నులను తగ్గించినా, ఆశించిన స్థాయిలో అమ్మకాలు జరగలేదు అని గణాంకాలు చెబుతున్నాయి.. దీనిని బట్టి చూస్తే మన దేశంలో ప్రజల ఆర్థిక పరిస్థితిని, కొనుగోలు శక్తిని అంచనా వేయవచ్చు. మొదటగా కరోనా వైరస్ సృష్టించిన విలయ తాండవం.. తదుపరి రష్యా – ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్ – పాలస్తీనా గాజాపై యుద్ధం, ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న టారిఫ్ నిర్ణయాలు.. మొత్తం ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్నాయి... అమెరికా డాలర్ విలువ క్షీణిస్తుంది. అమెరికా ఆంక్షల వల్ల యూరోపియన్ యూనియన్ దేశాలు కూడా గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. చైనాలో పరిస్థితి గోప్యంగా ఉన్నా, కొంతమేరకు అక్కడ వస్తు ఎగుమతులు లేక పరిశ్రమలు మూతపడ్డాయి అని నిఘా వర్గాలు తెలుపుతున్నా యి.. ఇక 'జపాన్' లో వృద్ధ జనాభా ఎక్కువగా ఉండడంతో శ్రామిక శక్తి తగ్గుతుంది.. ఇక మన ఇరుగు పొరుగు దేశాలైన శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్, పాకిస్తాన్, మయన్మార్ రాజకీయ అస్థిరత్వంతో వాటి ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది. కొన్ని దేశాలు మినహా, దాదాపు ప్రపంచంలోని అన్ని దేశాలు ఇదే పరిస్థితి. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రపంచ దేశాల్లో ఆర్థిక పరిస్థితులు మెరుగు పరుచుకోవాలి అంటే ముఖ్యంగా దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, స్నేహ సంబంధాలు మెరుగు పరుచుకోవాలి. ఆధిపత్య ధోరణి తగ్గించుకోవాలి.. అన్ని దేశాలు ఒకరికి ఒకరు సహకరించుకోవాలి. ఎగుమతి దిగుమతి సుంకాలు అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో ఉండాలి. వలస వ్యతిరేకత ఉండరాదు.. ప్రతీకార సుంకాలతో పగలు పెంచుకోరాదు.. ముఖ్యంగా యుద్ధాలు జోలికి పోకుండా, సమస్యలను చర్చలు ద్వారా పరిష్కరించుకోవాలి. అగ్రదేశాలు ఆదర్శంగా ఉండాలి.. అంతేకాని అజమాయిషీ, ఇతర దేశాలపై అధికారం చెలాయించడానికి ప్రయత్నం చేయరాదు. అలాగే ఆయా దేశాల్లో ఉన్న అంతర్గత బహిర్గత సమస్యలను చర్చలు ద్వారా పరిష్కరించుకోవాలి.. ఇరుగు పొరుగు దేశాల మధ్య సత్ సంబంధాలు కలిగి ఉండాలి. ప్రభుత్వ రంగ ఆధీనంలో కీలక రంగాలు ఉండాలి. ఉచిత పథకాలకు స్వస్తి పలకాలి.. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలి. నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో ఉంచాలి. విద్యా, వైద్యం ప్రభుత్వ ఆధీనంలో ఉండాలి.. వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. రైతులకు భరోసా కల్పించాలి.. అప్పుడు మాత్రమే ప్రతీ దేశం స్వయం సమృద్ధి చెందుతాయి.. ప్రజలు యువత ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందుతాయి.. ఆర్థిక అస్థిరత్వం తొలగిపోవాలంటే అన్ని దేశాలు పరస్పర సహకారంతో ముందుకు సాగాలి.. అప్పుడు మాత్రమే గ్లోబల్ ఎకానమీ గ్లోరిగా ఉంటుంది..

# శాంతిస్థాపనలో ఐరాస విఫలమైందా?

2వ ప్రపంచయుద్ధం నేర్పిన గుణపాఠాలను పునాదులుగా చేసుకొని 26 జూన్ 1945 రోజున 51 దేశాలు తీసుకున్న నిర్ణయంతో 24 అక్టోబర్ 1945 రోజున ఐక్యరాజ్యసమితి (ఐరాస) స్థాపించబడే ఒక సంస్థ అనివార్యంగా ఏర్పడింది. 'యునైటెడ్ నేషన్స్' అనే పదాన్ని అప్పటి అమెరికా అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ రూజ్‌వెల్ట్ రూపొందించారు. అమెరికాలోకి న్యూయార్క్ ప్రధాన కేంద్రంగా ప్రారంభమైన ఐరాసలో నేడు 193 (రెండు పరిశీలన దేశాలుగా ఉండగా) దేశాలు సభ్యత్వాన్ని కలిగి ఉన్నాయి. స్వతంత్ర దేశాలుగా గుర్తింపు పొందని నార్థ్ సైప్రస్, సొమాలిల్యాండ్, అబ్కాజియా లాంటి రాజ్యాలకు ఐరాస సభ్యత్వం ఇవ్వలేదు. వాటికన్ సిటీ, పాలస్తీనాలు సభ్యత్వాన్ని పొందలేదు. గత 80 సంవత్సరాలుగా ప్రపంచ దేశాల మధ్య విభేదాలను పరిష్కరించే తటస్థ వేదిక రూపంలో మధ్యవర్తిత్వం వహిస్తూ, పలు వివాదాల పరిష్కారానికి నిర్విరామం కృషి చేస్తూ, మానవాళికి కరోనా మహమ్మారి లాంటి ప్రకృతి విపత్తు జరిగినపుడు ప్రజలను చైతన్యపరిచే ఐక్యరాజ్యసమితి "'ఎనిమిది దశాబ్దాల వ్యవస్థాపక వేడుకలు' చేసుకుని శతాబ్ది ఉత్సవాల స్థాయికి ఎదగడానికి ఉవ్విళ్లూరుతూ విశ్వ మానవళికి సేవలు అందించడం సంతోషదాయకం. ఐరాస జనరల్ అసెంబ్లీ తీర్మానం ప్రకారం ప్రతియేటా 24 అక్టోబర్ రోజున సభ్యదేశాలు "ఐక్యరాజ్యసమితి దినోత్సవాన్ని" ఘనంగా నిర్వహించుట జరుగుతోంది. ప్రపంచ మానవాళిని విపత్తులు, పలు యుద్ధాలు, వాతావరణ ప్రతికూల మార్పులు కల్లోల పరుస్తున్న వేళ, దేశాలన్ని ఆర్థిక, సామాజిక, ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్న అకాలంలో ఐరాస 79వ వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకోవలసి వస్తున్నది. అత్యవసర సమయాల్లో సత్వరమే స్పందిస్తూ, ప్రపంచ దేశాలకు తగు పరిష్కారాలను సూచిస్తూ, ప్రపంచశాంతి స్థాపన యజ్ఞంలో తన వంతు బాధ్యతలను నిర్వహిస్తున్న ఐరాస సేవలు ప్రశంసనీయమని కొనియాడబడుతున్నప్పటికీ ప్రస్తుతం కొనసాగుతున్న ఉక్రెయిన్–రష్యా, ఇజ్రాయిల్ – పాలస్తీనా యుద్ధాలకు మధ్యవర్తిత్వం సఫలం కాకపోవడం, పేపర్ టైగర్‌గా మారడంతో ఐరాస ఉనికి ప్రశ్నార్థకంగా మారిందని విమర్శలు వింటున్నాం. ఐరాస అధికార భాషలుగా అరాబిక్, చైనీస్, ఇంగ్లీష్, ఫ్రెంచ్, రష్యన్ మరియు స్పానిష్‌లు గుర్తించబడ్డాయి. ఐరాసలో ముఖ్యమైన 6 విభాగాలలో జనరల్ అసెంబ్లీ, సెక్యూరిటీ కౌన్సిల్, ఎకనమిక్ అండ్ సోషల్ కౌన్సిల్, ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్, సెక్రటేరియట్ మరియు ట్రస్టీషిప్ కౌన్సిల్‌లు (క్రియాశీలంగా లేదు) వస్తాయి. ఐరాస ప్రధాన విధులలో అంతర్జాతీయ శాంతి మరియు భద్రతల స్థాపన, దేశాల మధ్య స్నేహబంధాలను నెలకొల్పడం జరుగుతున్నది. దేశాల మధ్య నెలకొన్న ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక మరియు మానవీయ సమస్యకు పరిష్కారాలు చూపుతూ, మానవహక్కులను కాపాడుతూ మౌలిక స్వేచ్ఛను కల్పించడం జరుతున్నది. విపత్తులు, యుద్ధాలు విజృంభించిన వేళ ప్రజలను జాగృత పరచడం, పర్యావరణ కాలుష్య



నియంత్రణ, భూగోళాన్ని పరిరక్షించడం లాంటి అతి ముఖ్యమైన అంశాలలో ప్రపంచ దేశాలను చైతన్య పరచడం జరుగుతున్నది. దేశాల మధ్య సమానత్వం, నమ్మకాలను గౌరవించడం, దేశ అంతర్గత సమస్యలకు దూరంగా ఉండడం, సరిహద్దు వివాదాలను శాంతియుతంగా పరిష్కరించడం లాంటి సూత్రాల ఆధారంగా ఐరాస పని చేస్తున్నది. ఐరాసకు అవసరమైన నిధులను సభ్యదేశాలే అందిస్తాయి. ఐరాసలో ముఖ్య ఏజన్సీలుగా యునిసెఫ్, ఐయల్ఓ, యఫ్ఏఓ, డబ్ల్యూహెచ్ఓ, ఐయంయఫ్, వరల్డ్ బ్యాంక్ లాంటి 15 ఏజన్సీలు తమ తమ విధులను నిర్వహిస్తున్నాయి. అంతర్జాతీయ శాంతి స్థాపనలో ప్రధాన భూమిక నిర్వహిస్తున్న యుయన్ఓ భద్రతా మండలి (సెక్యూరిటీ కౌన్సిల్)లో ఐదు అగ్రరాజ్యాలు అమెరికా, రష్యా, యుకె, ఫ్రాన్స్, చైనాలు శాశ్వత సభ్యులుగా వీటో పవర్‌ను కలిగి ఉంటాయి. భద్రతా మండలిలో మరో 10 దేశాలకు 2 సంవత్సరాల వ్యవధితో తాత్కాలిక వీటో లేని సభ్యత్వాన్ని కల్పిస్తారు. ఇండియా తాత్కాలిక సభ్యత్వ దేశంగా సేవలందించడం జరిగింది. ప్రస్తుత సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రస్ ముఖ్య పరిపాలనాధికారిగా (సిఏఓ) సేవలందిస్తున్న ఐరాస నిర్దేశిత నియమాలను తీవ్రంగా ఉల్లంఘించిన దేశాన్ని భద్రతా మండలి సిఫార్సుతో జనరల్ అసెంబ్లీ ఆ దేశ సభ్యత్వాన్ని రద్దు కూడా చేయవచ్చు. ప్రపంచ దేశాల్లో ఒక ప్రధానమైన 145 కోట్ల జనాభాతో కూడిన దేశంగా భారత్‌కు భద్రతామండలిలో చోటు దక్కకపోవడం, చైనా లాంటి దేశాలు అడ్డుపుల్లలు వేయడం విస్మయాన్ని కలిగిస్తున్నది. ఆవిర్భావం నుంచి నేటి వరకు ఐరాస నిర్వహించిన పాత్ర ప్రశంసనీయంగా ఉంటూనే కొన్ని సందర్భాలలో నిరాశనే మిగిల్చిందని చరిత్ర చెబుతోంది. అనేక ఆటంకాలు, సవాళ్ల నడుమ తన ఉనికిని చాటుకుంటూ, ప్రపంచదేశాలలో శాంతి స్థాపన దిశగా అడుగులు వేస్తున్నది. ఐరాస చరిత్రలో ఎన్ని మైలురాళ్ళు దాటినా, కొన్ని విషమ పరిస్థితులలో తగు న్యాయం చేయలేక పోయిందనే విమర్శలను మూటకట్టుకుంది. అమెరికా – ఇరాక్‌ల మధ్య వివాదం, సూడాన్‌లో అకాల మరణాలను అరికట్టడం, నేడు కొనసాగుతున్న యుద్ధాలకు ముగింపు పలకడం లాంటి సందర్భాల్లో ఐరాస విఫలమైందని తెలుస్తున్నది. ఐరాస ఎదుర్కొంటున్న సవాళ్ళలో పేదరికం, అనారోగ్య సమస్యలు, పర్యావరణ కాలుష్యం, దేశాల మధ్య సంఘర్షణలు, మానవ హక్కుల ఉల్లంఘనలు, హింస, ఉగ్రవాదం, వ్యవస్థీకృత నేరాలు, అయుధ సంపత్తి విస్తరణ లాంటివి ముఖ్యమైనవి గుర్తించబడినవి. నేడు భీకరంగా జరుగుతున్న యుద్ధాలతో పాటు అమెరికా చైనాల మధ్య నెలకొన్న ప్రచ్ఛన్నయుద్ధ వాతావరణం ఐరాస లక్ష్యాలను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. అగ్రరాజ్యాల ఆదిపత్య ధోరణిలతో ఐరాస కార్యదక్షత అయోమయంలో పడుతున్నదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆయుధాలతో అగ్రరాజ్య స్థాయి సాధ్యపడదని, విశ్వమానవాళికి సుఖ సంతోషాలు పంచగలగడమే పెద్దరికం అవుతుందని అగ్ర దేశాలు గుర్తించాలి. ప్రపంచశాంతి స్థాపనలో ఐరాస పెద్దన్న వలె నిలబడి, దేశాల మధ్య విభేదాలను చెరిపి, అవసరమైతే కొరడా జులిపి, సహకార భావనను పెంచి, ప్రపంచ కుగ్రామాన్ని సుందర నివాస ప్రదేశంగా నిర్మించాలని ఆశిద్దాం. ఐరాసను గౌరవిద్దాం, ప్రపంచశాంతికి పునాదులు వేద్దాం.

# ఈ వివక్షకు అంతమెప్పుడు?

సోదరభావం, సమానత్వం దిశగా, అభివృద్ధి పథంలో దేశ ప్రజలు అడుగులు వేయాలని సాధించుకున్న స్వాతంత్ర్య స్ఫూర్తి మసకబారే ఈ ధోరణి ఈమధ్య కాలంలో బాగా పెరిగిపోయింది. చిన్నపల్లె నుంచి దేశ రాజధాని వరకూ కుల, మత వివక్ష భూతం విరుచుకుపడుతోంది. ఇది ఆందోళన కరం. ఇటీవల హర్యానాలో ఐపిఎస్ కేడర్ వ్యక్తి కులం పేరుతో ఉన్నతాధికారులు పెట్టే అవమానాలు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నారు. అతని భార్య ఓ ఐఎఎస్ అధికారి. ఆ సమయంలో ఆమె ప్రభుత్వ ప్రతినిధిగా ముఖ్యమంత్రితో పాటు విదేశీ పర్యటనలో ఉన్నారు. తిరిగి వచ్చిన ఆమె భర్త మరణానికి కారణమైన అధికారుల పేర్లు సైతం వెల్లడించారు. మరణించిన అధికారి సూసైడ్ నోట్‌లో కూడా వారి పేర్లు ఉన్నాయి. అయినా వాళ్లమీద ఏవిధమైన చర్యలూ తీసుకోలే దని ఆమె వాపోయారు. ఒక ఉన్నతాధికారి కుటుంబమే కుల వివక్షకి ఇంతలా తల్లడిల్లుతుంటే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి? 'బ్రాహ్మణులని పూజిస్తాం..' అనిపించారు. అక్టోబరు నెల ప్రారంభంలో మధ్యప్రదేశ్‌లో జరిగిన ఓ ఘటన ప్రజా స్వామ్యాన్ని, నాగరిక సమాజాన్ని పరిహాసం చేసేదిగా ఉంది. సోషల్ మీడియాలో వైరల్ అయిన సమాచారం ప్రకారం.. 'ఒబిసి వర్గానికి చెందిన ఓ యువకుడు, ఉన్నతవర్గానికి చెందిన యువకుడి కాళ్లు కడిగి, నెత్తిన జల్లుకున్నాడు. ఆ తరువాత 'బ్రాహ్మణులని అవమానించినందుకు నేను క్షమాపణలు చెబుతున్నా. ఇంకెప్పుడూ ఈ తప్పు జరగదు. ఇకమీద మేమంతా బ్రాహ్మణులని ఈవిధంగానే పూజిస్తాం' అన్నది ఆ వీడియో సారాంశం. ఎంత దిక్కుమాలిన చర్య ఇది! కులం పేరుతో సాటి మనిషిని ఇంతలా అవమానించడం దేనికి సంకేతం? వేరే కులం వారిని ఇష్టపడినందుకు, పెళ్లి చేసుకున్నందుకు కన్నవారే హంతకులుగా మారిపోతున్న ఘటనలు ఎన్నో చూస్తున్నాం. అయితే పై ఘటనలు వీటికి పూర్తిగా భిన్నమైనవి. సమాజంలో వెనుకబడిన వర్గాల వారిని సాటి మనుషులుగా కూడా గుర్తించని భావజాలానికి నిదర్శనం అవి. సదరు వ్యక్తులు ఉన్నత హోదాలో ఉన్నాసరే ఆ సంకుచిత్వం ఏదోవిధంగా బయటపడుతూనే ఉంటోంది. సిజెఐపై దాడి అటువంటిదే. 'దేవుడే నన్ను ఈ పని చేయమన్నా'డు..అని ప్రకటించారు. సుప్రీంకోర్టులో జరిగిన ఘటనలో న్యాయవాది రాకేష్ కిషోర్, సిజెఐ గవారుపై బూటు విసిరే ప్రయత్నం చేస్తూ 'సనాతన ధర్మాన్ని అవమానిస్తే భారతదేశం సహించదు' అన్నారు. ఇంకా 'దేవుడే నన్ను ఈ పని చేయమన్నాడ'ని ప్రకటించారు. ఇంత అక్కసు వెళ్లగక్కడం వెనుక సిజెఐ సామాజిక నేపథ్యం కూడా ఒక కారణమేనని విశ్లేషణలు వచ్చాయి. పదవి చేపట్టిన నాటినుండి గవారు పలు సందర్భాల్లో 'ఇది భారతదేశం.. బుల్డోజర్ న్యాయం ద్వారా కాకుండా, రాజ్యాంగం ప్రకారం చట్టపరమైన పాలన ఇక్కడ జరగాలి' అని ఉద్ఘాటించారు. దేశంలో రాజ్యాంగ అమలుని సహించని మనువాదకులకి ఇది మింగుడుపడని చర్య. ఇటీవల రాయ్ బరేలీలో జరిగిన ఓ దుర్ఘటన కూడా కుల వివక్షని ఎత్తిచూపుతోంది. దొంగతనం చేయకుండనే, చేస్తాడేమోనన్న నెపంతో షెడ్యూల్ కులానికి చెందిన ఓ యువకుడిని అగ్రవర్ణానికి చెందిన ఓ గుంపు కొట్టి చంపింది. అక్కడ ఇంకా దొంగతనం జరగలేదు. చేస్తాడేమో అన్న అనుమానం ఆ దారుణానికి ఒడిగట్టేలా చేసింది. అంతటి లోకువకు కారణం అతడి కులం. గతంలో ఈ తరహా ఘటనలు ఎన్నో జరిగాయి. ఈ సంకుచితత్వం ఇప్పుడు మనువాదుల ఏలుబడిలో మరింతగా విరుచుకు పడుతోంది. అయితే, ఇది భారతదేశం. మనువాద రాజ్యం కాదు. దేశం ప్రగతి పథంలో నడవాలి అంటే మనం నడవాల్సింది ముందుకు. వెనుకకు కాదు.

# భారత శిక్షాస్మృతి సృష్టి కర్త

లార్డ్ మెకాలే ... ఈ పేరు వినగానే వెంటనే స్ఫురణకు వచ్చేది భారత దేశంలో ఆంగ్ల విద్యకు పునాది వేసిన వ్యక్తి. కానీ చాలా మందికి తెలియని విషయం... మెకాలే భారత శిక్షా స్మృతి (ఇండియన్ పీనల్ కోడ్ 1860) సృష్టికర్త అని. ఆయన లా కమిషన్ ఛైర్మన్ గా నేటికీ చెక్కుచెదరని మూల రూపం గల ఐ పి సి చిత్తు ప్రతి తయారు చేయబడిందని. 19వ శతాబ్దపు కవి, చరిత్రకారుడు, రాజనీతివేత్త, లార్డ్ మెకాలే (థామస్ బాబింగ్టన్ మెకాలే, ఫస్ట్ బేరన్ మెకాలే పి.సి. (1800 అక్టోబరు 25 .. 1859 డిసెంబర్ 28) జయంతి సందర్భంగా, ఇండియన్ పీనల్ కోడ్ పూర్వా పరాలను తెలుసుకుందాం. 1830కి ముందు, భారతదేశంలో, 'ది ఇంగ్లీష్ క్రిమినల్ లా', అనేక చట్ట సవరణలతో, నాటి ప్రెసిడెన్సీ టౌన్లు.. బొంబాయి, కలకత్తా, మద్రాసులలో అమలు జరిగేది. లార్డ్ మెకాలే, నాటి "ఫ్రెంచి పీనల్ కోడ్", "లివింగ్‌స్టోన్స్ కోడ్ ఆఫ్ లూసియానా" అనే రెండు ప్రామాణిక గ్రంథాలను ఆదర్శంగా తీసుకుని, ఇండియన్ పీనల్ కోడ్ 'చిత్తుప్రతి'ని తయారు చేసాడు. భారతీయుల ప్రామాణిక గ్రంథాలైన మనుస్మృతి ని, యాజ్ఞవల్క్య స్మృతిని, నాటి వైదిక పండితుల సలహా, సహాయం కూడా తీసుకున్నాడు. శిక్షల విషయంలో, ఆ నాటి పెద్దలు, పండితులు, రాజులు అభిప్రాయాలను కూడా లెక్కలోకి తీసుకున్నాడు. లార్డ్ మెకాలే మహా మేధావి అయినా, తన అభిప్రాయాల కంటే, నాటి భారత దేశ మత, సాంఘిక, సామాజిక వ్యవస్థలకు, ఆచార వ్యవహారాలకు విలువ ఇచ్చి, వారి అభిప్రాయాలను గౌరవించి, తన మేధస్సుతో 'ఇండియన్ పీనల్ కోడ్' చిత్తుప్రతి తయారు చేశాడు. ఇండియన్ పీనల్ కోడ్ 1837 లోనే నాటి గవర్నర్ జనరల్ ఆఫ్ ఇండియా ఇన్ – కౌన్సిల్ కి నివేదించినా, 1860 సంవత్సరం వరకూ అది వెలుగు చూడలేదు. లార్డ్ మెకాలే తయారుచేసిన 'చిత్తుప్రతి' ని, నాటి ఛీఫ్ జస్టిస్ సర్ బార్నెస్ పీకాక్, కలకతా సుప్రీమ్ కోర్టు న్యాయాధిపతి (ఇతను నాటి లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు కూడా) సునిశితంగా, సుదీర్ఘంగా, పరిశీ లించి, పరీక్షించాడు. అయన సుదీర్ఘ పరిశీలన తర్వాత ఇండియన్ పీనల్ కోడ్ 1860 అక్టోబరు 6 నాడు చట్టసభ ఆమోదం పొందింది. ఇండియన్ పీనల్ కోడ్ మూలాలు 1860 నాటి ఆంగ్లేయుల వలస పాలనలో (బ్రిటిష్ ఇండియా) ఉన్నాయి. 1860 నాటి బ్రిటిష్ ఇండియా చేసిన 45వ చట్టం ద్వారా ఇండియన్ పీనల్ కోడ్ అమలులోకి వచ్చింది. మొట్టమొదటి ఇండియన్ పీనల్ కోడ్ చిత్తుప్రతి 1860 లో, మొదటి లా కమిషన్ అజమా యిషిలో జరిగింది. మొదటి లా కమిషన్ ఛైర్మన్ లార్డ్ మెకాలే (థామస్ బాబింగ్టన్ మెకాలే). మొదటి ఇండియన్ పీనల్ కోడ్ 1862 సంవత్సరంలో, అమలులోకి వచ్చింది. నాటినుంచి ప్రపంచం లోను, భారతీయ సమాజాల లోను, విద్యాపరంగా, వైజ్ఞానికంగా, అనేక రంగాలలో,అనేక రకాలుగా జరిగిన సమస్తమైన మార్పుల ప్రాతిపదికగా భారతీయ శిక్షాస్మృతి అనేకమైన మార్పులు, చేర్పులకు గురి అవుతూ, నేటి రూపాన్ని పొందింది. అందుకు గృహ హింస సెక్షన్ 498–ఎ ఒక ఉదాహరణగా తీసుకో వచ్చు. మన భారతీయ శిక్షాస్మృతిలో 511 సెక్షన్లు ఉన్నాయి. వరకట్నం చట్టాలు మరో ఉదాహరణ. వరకట్న సమస్య, ఐరోపా, అమెరికా దేశాలలో లేదు కాబట్టి, వరకట్న చట్టాలు, శిక్షలు వారి శిక్షాస్మృతిలో లేవు. పాకిస్తాన్ స్వాతంత్ర్యం పొందిన తర్వాత, ఇండియన్ పీనల్ కోడ్ ను యథాతథంగా పాకిస్తాన్ తన దేశంలో అమలు చేసింది. దాని పేరు "పాకిస్తాన్ పీనల్ కోడ్" (పి.పి.సి). బంగ్లాదేశ్ కూడా "బంగ్లాదేస్ పీనల్ కోడ్" పేరుతో అమలు చేసింది. బ్రిటిష్ వలస దేశాలైన, మియన్మార్ (నాటి బర్మా), శ్రీలంక (నాటి సిలోన్), మలేసియా, సింగపూర్, బ్రూనీ దేశాలు కూడా ఇండియన్ పీనల్ కోడ్ ను యథాతథంగా అమలు చేస్తున్నాయి. ఇండియన్ పీనల్ కోడ్ జమ్ము కాశ్మీర్లో కూడా అమలులో ఉంది. కానీ, ఈ రాష్ట్రంలో ఇండియన్ పీనల్ కోడ్ అనరు. "రన్‌బీర్ పీనల్ కోడ్" (ఆర్.పి.సి) అని పిలుస్తారు. ఇండియన్ పీనల్ కోడ్ సృష్టికర్త లార్డ్ మెకాలే, 1859 డిసెంబరు 28 న, తన 59వ ఏట, మరణించిన క్రమంలో తన కృషి సాకారమై , చట్టమై, అమలు జరగటం చూడనే లేదు. నాటి ఇండియన్ పీనల్ కోడ్ చిత్తుప్రతి, మూల రూపం, నేటికీ చెక్కు చెదరలేదు. దీనిమీద కొన్ని విమర్శలు ఉన్నప్పటికీ, ఈ నాటికీ, న్యాయశాస్త్రంలో, దీనికి తిరుగు లేదు. 165 ఏళ్లల్లో మార్పులు ఎన్ని వచ్చినా, శిక్షాస్మృతి చెక్కు చెదరకుండా ఉన్నది అంటే, మెకాలే దూరదృష్టి అమోఘం. మేధస్సు అద్భుతం. ఆయన కృషి అనితర సాధ్యం.



# మరో సీక్వెల్‌లో ప్రభాస్.. రెండేళ్లు ఆగాల్సిందే?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ షెడ్యూల్ ఇప్పుడు చాలా బిజీగా ఉంది. ఆయన నటించిన ది రాజాసాబ్ సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. మరోవైపు హను రాఘవపూడి దర్శకత్వంలో 'పౌజీ' సినిమా చేస్తున్నాడు. దీంతో పాటు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో స్పిరిట్ చేయబోతున్నాడు. మరోవైపు సలార్, కల్కి చిత్రాలకు సీక్వెల్స్ కూడా చేయబోతున్నాడు. ఇంత బిజీగా ఉన్న ప్రభాస్.. తాజాగా మరో సీక్వెల్‌కి కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడట. అదే ది రాజాసాబ్ 2. మారుతి దర్శకత్వంలో ప్రభాస్ 'ది రాజాసాబ్'(%ప్ట్రవ =ఖుయి ఘ్ఖుఎ%) సినిమా చేశాడు. ఇప్పటికే షూటింగ్ అంతా కంప్లీట్ అయిపోయింది. పోస్ట్ ప్రొడక్షన్స్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సంక్రాంతి కానుకగా వచ్చే ఏడాది జనవరి 9న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ చిత్రానికి సీక్వెల్ ఉంటుందని గతంలో వార్తలు వచ్చాయి. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ కూడా సీక్వెల్‌పై స్పష్టత ఇచ్చాడు. 'రాజాసాబ్ 2' ఉంటుందని.. కాకపోతే ఇది తొలి భాగానికి కొనసాగింపులా ఉండదని.. థీమ్, సెటప్ ఒకే తరహాలో ఉంటాయని ఓ ప్రెస్‌మీట్‌లో ఆయన చెప్పారు. అయితే అప్పటికీ మారుతి కథ సిద్ధం చేయలేదు. కానీ ప్రభాస్ మాత్రం మారుతితో మరోసారి పని చేయడానికి ఆసక్తి చూపించాడట. దీంతో మారుతి ఇటీవల రాజాసాబ్ 2 స్టోరీకి సంబంధించిన లైన్‌ని ప్రభాస్‌కి చెప్పాడట. అది బాగా నచ్చడంతో 'చేసేద్దాం డార్లింగ్'అని ప్రభాస్ చెప్పినట్లు సమాచారం. ప్రభాస్ ఇప్పుడు పౌజీ షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా షూటింగ్ కంప్లీట్ కాగానే..వెంటనే 'స్పిరిట్'చిత్రాన్ని సెట్స్‌పైకి తీసుకెళ్లబోతున్నాడు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుందట. ఆ తర్వాత సలార్ 2 లేదా కల్కి 2 చిత్రాన్ని సెట్స్‌పైకి తీసుకెళ్లాలి. ఇవన్నీ పూర్తయ్యేవరకు దాదాపు రెండేళ్లు పడుతుంది. ఆ తర్వాతే ప్రభాస్ మరో కొత్త సినిమాని ప్రారంభించాల్సి ఉంటుంది. ఒకవేళ నిజంగానే రాజాసాబ్ సీక్వెల్ ఉన్నా.. రెండేళ్ల తర్వాత దాన్ని సెట్స్‌పైకి తీసుకెళ్లాల్సి ఉంటుంది. ప్రభాస్‌తో సినిమా కాబట్టి మారుతి కచ్చితంగా ఆగుతాడు. అందులో నో డౌట్. ది రాజాసాబ్ రిలీజ్ తర్వాత రిజల్ట్‌ని బట్టి పార్ట్ 2 ఉంటుందా లేదా అనేది క్లారిటీ వస్తుంది.

# రజినీకాంత్ అరుణాచలం కాంబో రిపీట్.. క్రేజీ టాక్ నిజమైతే రికార్డులే..!



తమిళ సూపర్‌స్టార్ రజినీకాంత్ ప్రస్తుతం జైలర్ 2తో బిజీగా ఉన్నాడని తెలిసిందే. నెల్సన్ దిలీప్ కుమార్ డైరెక్షన్‌లో యాక్షన్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. మరోవైపు కమల్‌హాసన్‌తో కలిసి మల్టీ స్టారర్‌కు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. కమల్ హాసన్ నిర్మించనున్న ఈ చిత్రానికి నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వం వహించబోతున్నాడంటూ వార్తలు వస్తుండగా తలైవా టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. రజినీకాంత్ మరో సినిమాకు ప్లాన్ చేస్తున్నాడన్న ఆసక్తికర అప్‌డేట్ ఇప్పుడు అభిమానులను ఖుషీ చేస్తోంది. తలైవా పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ సుందర్ సీతో సినిమా చేసేందుకు రెడీ అవుతున్నాడన్న వార్త ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. హార్రర్ కామెడీ ఫ్రాంచైజీ అరణ్మనైని తెరకెక్కించడంలో సుందర్‌కున్న సూపర్ పాపులారిటీ గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. రజినీకాంత్–సుందర్ సీ కాంబోలో వచ్చిన అరుణాచలం ఏ స్థాయిలో బాక్సాఫీస్‌ను షేక్ చేసిందో తెలిసిందే. ఈ సూపర్ హిట్ కాంబోలో సినిమా వస్తుందంటే బాక్సాఫీస్ వద్ద రికార్డుల మోత మోగడం ఖాయమైనట్టేనంటున్నారు ట్రేడ్ పండితులు. ఈ చిత్రాన్ని తమిళ యాక్టర్ కమ్ పొలిటీషియన్ ఉదయనిధి స్టాలిన్ రెడ్ జియాంట్ మూవీస్ బ్యానర్‌పై ఈ సినిమాను తెరకెక్కించనున్నాడట. మరి రానున్న రోజుల్లో సుందర్ సీ, రజినీకాంత్ నుంచి ఏదైనా అధికారిక ప్రకటన వస్తుందేమో చూడాలి.


# తండ్రి కాబోతున్న దగ్గుబాటి హీరో?



టాలీవుడ్ హీరో రానా తండ్రి కాబోతున్నారు. త్వరలోనే దగ్గుబాటి ఇంట్లోకి వారసుడు/ వారసురాలు రాబోతున్నారు. రానా సతీమణి మిహిక బజాజ్ గర్భం దాల్చినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఈ విషయాన్ని రానా ఇంకా అధికారికంగా వెల్లడించలేదు. ఓ మంచి రోజు చూసి ఈ గుడ్ న్యూస్‌ని తన అభిమానులతో పంచుకోవాలని రానా భావిస్తున్నారట. గతంలోనూ మిషికా ప్రెగ్నెంట్ అంటూ నెట్టింట ప్రచారం జరిగింది. ఈ వార్తలను రానా దంపతులిద్దరూ కొట్టిపారేశారు. చాలా కాలం తర్వాత మరోసారి రానా తండ్రి కాబోతున్నారనే వార్తలు వచ్చాయి. ఈ సారి కూడా పుకారుగానే మిగిలిపోతుందా? లేదా నిజంగానే రానాకి ప్రమోషన్ వచ్చిందా అనేది తెలియాలంటే వాళ్లు స్పందించేవరకు ఆగాల్సిందే. రానా, మిహికాలది ప్రేమ వివాహం. ముంబైలో ఇంటీరియర్ డిజైనర్‌గా పని చేసే మిహీకా స్వస్థలం హైదరాబాద్. చిన్నప్పటి నుంచి ఒకరికొకరు తెలుసు. కానీ లాక్‌డౌన్ సమయంలో వీరిద్దరు ప్రేమలో పడినట్లు ఓ ఇంటర్వ్యూలో రానా చెప్పారు. వీరిద్దరి పెళ్లి 2020 ఆగస్టు 8న జరిగింది. పెళ్లి తర్వాత ఈ జంట ఎక్కువగా ముంబైలోనే ఉంటుంది. రానా వారసత్వంగా వస్తున్న వ్యాపారాలను చూసుకుంటూనే.. నిర్మాతగా, నటుడిగానూ కొనసాగుతున్నాడు.

# కుమారి మళ్లీ వచ్చేస్తుంది.. క్రేజీ సీక్వెల్‌కు సుకుమార్ టీం రెడీ!

చిన్న సినిమాగా వచ్చి బాక్సాఫీస్‌ను షేక్ చేసిన సినిమాల్లో టాప్‌లో ఉంటుంది కుమారి 21 ఎఫ్. ముంబై భామ హెబ్బా పటేల్ తెలుగులో లీడ్ హీరోయిన్‌గా తొలిసారి ఈ సినిమాతో సూపర్ హిట్టందుకుంది. రాజ్ తరుణ్ హీరోగా నటించిన ఈ మూవీని పల్నాటి సూర్య ప్రతాప్ డైరెక్ట్ చేయగా.. పాపులర్ రైటర్ కమ్ డైరెక్టర్ సుకుమార్ కథనందించాడు. అప్పట్లో ట్రెండ్ సెట్టర్‌గా నిలిచిన ఈ మూవీకి సీక్వెల్ రాబోతుందన్న వార్త ఇప్పుడు మూవీ లవర్స్‌ను ఫుల్ ఖుషీ చేస్తోంది. ఫిలింనగర్ సర్కిల్ కథనాల ప్రకారం కుమారి 21%ఖీ% సీక్వెల్‌కు కుమారి 22%ఖీ% టైటిల్ కూడా ఫిక్స్ చేశారట. ఈ సినిమాను సుకుమార్ సతీమణి తబిత సుకుమార్ తన కొత్త ప్రొడక్షన్ బ్యానర్‌లో నిర్మించనుండటం విశేషం. త్వరలోనే ఈ క్రేజీ సీక్వెల్ ప్రకటన ఉండబోతున్నట్టు ఇన్‌సైడ్ టాక్. చివరగా 18 పేజెస్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు డైరెక్టర్ పల్నాటి సూర్య ప్రతాప్. మరి కుమారి 22%ఖీ%ను పల్నాటి సూర్య ప్రతాప్ డైరెక్ట్ చేస్తాడా..? లేదంటే కొత్త దర్శకుడు ఈ ప్రాజెక్టును టేకోవర్ చేస్తాడా.. ? అనేది తెలియాల్సి ఉంది. సీక్వెల్‌లో కూడా హెబ్బా పటేల్ టైటిల్ రోల్‌లో కనిపిస్తుందా అనేది క్లారిటీ రావాల్సి ఉంది. మరి సుకుమార్ సీక్వెల్ కోసం ఎలాంటి స్టోరీ సిద్ధం చేశాడనేది ఆసక్తికరంగా మారింది. సీక్వెల్‌పై రాబోయే రోజుల్లో ఏదైనా అధికారిక ప్రకటన వస్తుందనేది చూడాలి. కాగా సుకుమార్ ప్రస్తుతం రాంచరణ్‌తో చేయబోతున్న సినిమా ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నాడు.




# వారి అహంకారం ముందు మౌనంగా ఉండటమే మేలు



పురుషాధిక్య ప్రపంచంలో నెగ్గుకురావాలంటే కొన్నిసార్లు మౌనంగా ఉండాల్సి వస్తుందన్నారు నటి జాన్వీకపూర్ తాను ఎన్నోసార్లు అలా ఉన్నానని చెప్పారు. పరిశ్రమలో కొన్నిసార్లు ఎదుర్కొంటోన్న సమస్యలపై ఆమె 'టూ మచ్ విత్ కాజోల్ అండ్ ట్వింకిల్' టాక్ షోలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దర్శకనిర్మాత కరణ్‌జోహార్‌తో కలిసి జాన్వీ సందడి చేశారు. "సినీ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి ఇండస్ట్రీకి వచ్చాను. అయినప్పటికీ కొన్ని విషయాలు ఇక్కడికి వచ్చాకే నేర్చుకున్నాను. ఇక్కడ కొనసాగాలంటే పురుష అహంకారాన్ని ఎదుర్కోవాలి. నలుగురు మహిళలు ఉన్న ప్రదేశంలో నేను ధైర్యంగా నా అభిప్రాయాన్ని వ్యక్తం చేయగలను.. కానీ, అదే ప్రదేశంలో నలుగురు పురుషులు ఉంటే మాత్రం నేను నా అభిప్రాయాన్ని వ్యక్తంచేయలేను. ఎందుకంటే వారు నొచ్చుకోకుండా వెల్లడించాల్సి ఉంటుంది. దీనికి చాలా నేర్పు ఉండాలి. నేను ఈ విషయంలో ఎన్నో పోరాటాలు చేశాను. ఒక్కోసారి మనల్ని మనం తక్కువ చేసుకోవాలి. ఎంత గొప్పగా నటించే సామర్థ్యం ఉన్నప్పటికీ అవతలి వారి కోసం కొంచెం తగ్గి నటించాల్సి వస్తుంది. అలాగే మరికొన్నిసార్లు మనకు నచ్చని విషయాలను 'ఇది నాకు నచ్చలేదు.. నేను చేయను' అని చెప్పే బదులు.. నాకు అర్థం కావడం లేదు అని చెప్పాల్సిన పరిస్థితులు వచ్చాయి. ఎన్నో రాజకీయాలను ఎదుర్కోవాలి" అని జాన్వీకపూర్ చెప్పారు. ఈ విషయాలన్నీ ఆ షో వ్యాఖ్యాతల్లో ఒకరైన ట్వింకిల్ ఖన్నా అంగీకరించారు. తాను కూడా 1990ల్లో పరిశ్రమలో ఉన్నప్పుడు ఇలాంటి ఇబ్బందులను ఎదుర్కొన్నట్లు తెలిపారు. ఈ విషయం తనకు ఇప్పటికీ అర్థం కాదని పేర్కొన్నారు. ఇటీవల కూడా జాన్వీకపూర్ నెపోటిజం గురించి తన అభిప్రాయాన్ని ధైర్యంగా చెప్పారు. బయట వ్యక్తుల కష్టాలు వినడానికి అందరూ ఆసక్తి చూపుతారు కానీ, ఇండస్ట్రీకి చెందినవారు ఇబ్బందులు పడుతున్నామంటే ఎవరూ వినరని తెలిపారు. స్టార్ కిడ్స్ ఇబ్బందులు చెప్పినా విడ్డూరంగా ఉంటాయన్నారు. ఇక సినిమాల విషయానికొస్తే.. తాజాగా జాన్వీ రొమాంటిక్ కామెడీ చిత్రం 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి'తో పలకరించారు. ప్రస్తుతం రామ్‌చరణ్–బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న 'పెద్ది'లో నటిస్తున్నారు. శివ రాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. దీని షెడ్యూల్ శ్రీలంకలో జరుగుతోంది. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే ఈ చిత్రంలో క్రీడా నేపథ్యమున్న అంశాలకు ప్రాధాన్యం ఉంది. టైటిల్‌కు తగ్గట్లుగానే ఇందులో చరణ్ కూలీగా కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 27న థియేటర్లలోకి రానుంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.